# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 10 జనవరి 2025 : పేజీలు 8


## టిటిడి చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చెంగారి



**రాజంపేట, మేజర్ న్యూస్:** టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ని మర్యాద పూర్వకంగా తిరుమలలోని ఆయన కార్యాలయంలో జనసేన రాయలసీమ జోన్ కన్వీనర్ చెంగారి శివ ప్రసాద్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణాది అయోధ్య ఒంటిమిట్ట శ్రీ కొందండరామాలయం అభివృద్ధి పైన మరియు బ్రహ్మోత్సవ ఏర్పాట్లులో తగిన భద్రత చర్యలు గురుంచి చర్చిండం జరిగింది అని మరియు తాళ్లపాక అన్నమాచార్యులు, నందలూరు సౌమ్యనాధుని దేవాలయం గురించి ప్రస్థావించడం జరిగింది అని చైర్మన్ గారు సానుకూలంగా స్పందించినట్లు చెంగారి శివ ప్రసాద్ తెలియజేసారు. ఈ కార్యక్రమం గల్లా మణి తదితరులు పాల్గొన్నారు.

## దంచి కొడుతున్న చలి

-పడిపోతున్న ఉష్ణోగ్రతలు

-ఉక్కిరి బిక్కిరి అవుతున్న జనాలు జాగ్రత్తలు తీసుకోవడం మినహా చేసేదేమీ లేదు





**వీరబల్లి, మేజర్ న్యూస్:** మరో కాశ్మీర్ల వీరబల్లిలో చలిదంచి కొడుతుంది. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సాయంత్రం 6 నుండి చలి మొదలై ఉదయం 7 వరకు చలితీవ్రతవల ప్రజలు అవస్థలు పడుతున్నారు. జనవరిలోనే చలి ఈ విధంగా ఉంటే వచ్చేనెల చలి ఏ విధంగా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మిట్ట మధ్యాహ్నం ఎండ ఉన్నప్పటికీ, చలిగాలి వీస్తుంది.దట్టమై న మేఘాలు కమ్ముకున్నట్లు పొగ మంచు కప్పేయ డంతో తెల్లవారు జామున నుండి ఉదయం ఏడు వరకు రోడ్లపై వస్తున్న వాహనాలు స్పష్టంగా కనపడకపోవడంవల్ల లైట్ల

మిగతా 2లో

## జిల్లా అభివృద్ధికి అందరూ సమన్వయంతో పనిచేయాలి

-జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై పరిష్కార చర్యలు తీసుకుంటాం

-ఎం.పి పివి మిథున్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాజంపేట పార్లమెంటు సభ్యులు మరియు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మన్ పివి మిథున్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ నందలి పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంటు సభ్యులు మరియు చైర్మన్ పి.వి.మిథున్ రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, రాజంపేట, తంబళ్లపల్లె శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ద్వారకనాథ రెడ్డి, చిత్తూరు, వైఎస్ఆర్ జడ్పీ చైర్మన్ లు శ్రీనివాసులు, శారద హాజరయ్యారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంటు సభ్యులు మరియు చైర్మన్ పి.వి.మిథున్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొదటిసారిగా సమావేశం నిర్వహించడం

మిగతా 2లో

## భారీగా అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

-రేషన్ బస్తాలు, ఐచర్ వాహనం స్వాధీనం



**వేంపల్లె మేజర్ న్యూస్:** మండలంలోని టీ వెలమ వారి పల్లి గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ సీఐలు నారాయణ, శివన్న లు పట్టుకున్నారు. గురువారం ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు వారు ఎస్సై రంగారావు, ఆర్ఐ సుధీర్‌లతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు

మిగతా 2లో

## గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ లక్ష్యం

-తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

- సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**వీరబల్లి, మేజర్ న్యూస్:** గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతూ సకల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. గురువారం రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం సానిపాయ గ్రామం

మిగతా 2లో

## స్టాంప్‌లా... హా..హా..హా.. బయట ఈ-స్టాంపులు కొనుక్కోపో....!

-బద్వేల్ సబ్ రిజిస్టర్ ఆఫీసులో ఉద్యోగుల వింత ధోరణి..

-స్టాంపులు కొరతతో అధిక మొత్తంలో దోచుకుంటున్న స్టాంప్ వెండర్లు..




**బద్వేల్ మేజర్ న్యూస్:** బద్వేల్ పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు కొనుగోలు దారులు స్టాంపులు కోసం వెళితే అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది స్టాంపుల అవి ఎలా ఉంటాయి అనే రీతిలో వెటకారంగా సమాధానం ఇస్తున్నారని సూర్యా పత్రిక ప్రతినిధికి తెలపగా ఈ విషయంపై తెలుసుకొనేందుకు కార్యాలయం వద్దకు వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని సూర్యా ప్రతినిధి అడగగా స్టాంపుల అవి ఎలా ఉంటాయో అన్న రీతిలో వెటకారకంగా బయట ఈ స్టాంపులు అమ్ముతున్నారు అక్కడికి వెళ్లి కొనుక్కోపో అనే సమాధానం చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈ విషయం పై వివరణ కోరేందుకు బద్వేల్ సబ్ రిజిస్టార్ అధికారిని సంప్రదించి సూర్య ప్రతినిధి అని తెలపగా ఆయన పట్టి పట్టనట్టు వ్యవహరించారు. వివరాల్లో కి వెళితే బద్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలో దాదాపుగా ఏడు మండలాల పరిధిలోని ప్రజలు భూములు. మరియు స్థలాలు .నివాస గృహాలు సంబంధించిన అమ్మకాలు జరిగినప్పుడు ఆస్తికి సంబంధించి కొనుగోలు చేసిన కొనుగోలుదారుడు రిజిస్టర్ చేసుకోవాలంటే సంబంధిత రిజిస్టర్ కార్యాలయం నందు రిజిస్టర్లకు కొరకు అధికంగా కొనుగోలుదారులు నిత్యం కార్యాలయానికి వస్తూ రిజిస్ట్రేషనికి సంబంధించి స్టాంపులు కొనుగోలు చేసేందుకు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల ప్రజలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొనుగోలు చేస్తూ ఉంటారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్టాంపులు విక్రయించడం లేదని పలువురు కొనుగోలుదారులు చర్చించుకోవడం కోసం మెరుపు కొనుగోలుదారులు స్టాంపులు కావాలని కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని అడిగితే స్టాంపులా లేవు లేవు బయట కి వెళ్లి ప్రైవేటు వ్యక్తులు అమ్ముతున్నారని వారి దగ్గరికి వెళ్లి స్టాంపులు కొనుక్కోండి అని వారే ఉచిత సలహాలు ఇస్తున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విక్రయించాల్సిన స్టాంపులను ప్రైవేటు స్టాంప్ వెండర్లు బహిరంగంగా అధిక మొత్తంలో విక్రయిస్తూ ప్రజల వద్ద దోచుకుంటున్నారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ స్టాంపులు రద్దు చేసి వాటి స్థానంలో గతంలో మాదిరిగా మరల సబ్ రిజిస్టర్ కార్యాలయం నందుప్రభుత్వ అనుమతులు పొందిన స్టాంపు పత్రాలను కొనుగోలుదారులకుఅందుబాటులోకి తెస్తామని వాటిని కొనుగోలుదారులు కొనుగోలు చేసుకోవచ్చని

మిగతా 2లో

# గూగూటికోనకు శరవేగంగా మట్టిరోడ్డు నిర్మాణం

**- ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి వెల్లడి**



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలతో బి.కొత్తకోట మండలం,బీరంగి పంచాయతీ,గూగూటి కోనలోని వెలసిన బండెన్న స్వామి ఆలయానికి రోడ్డు నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఈ సందర్భంగా ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి మాట్లాడుతూ ఆలయానికి సిమెంట్ రోడ్డు మంజూరు చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కోరడం జరిగింది. ఇందులో భాగంగా ముక్కోటి ఏకాదశి సందర్భంగా బీరంగి సచివాలయం అధికారులు తాత్కాలిక మట్టిరోడ్డుని ఆలయానికి ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఆలయానికి సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేస్తామని ఉన్నతాధికారులు తెలిపారు. తాత్కాలిక మట్టి రోడ్డుకు సహకరించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డికి,టిడిపి తంబళ్లపల్లి ఇంఛార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డికి ఆస్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆశీర్వదించారు.

# కబ్జాకు కాదేది అనర్హం

**- అధికారుల మాయాజాలం..లక్షల రూపాయలు చేతులు మారిన వైనం**

**-అమ్మవారికే శఠగోపం పెట్టిన వైసీపీ నేతలు, అధికారులు**



**నందలూరు మేజర్ న్యూస్:**రాష్ట్రంలో అవినీతి నియంత కబ్జాల పాలనకు ప్రజలు చరమగీతం పాడినప్పటికీ అధికారులు ఇంకా వైసీపీ నాయకుల మత్తులోనే జోగుతున్నారనడానికి ఇది ఒక నిదర్శనం. నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలో వెలసిన మారమ్మ ఆలయానికి చెందిన భూమిని రెవెన్యూ అధికారులు మరియు రిజిస్ట్రేషన్ అధికారులు కలిసి లక్షల రూపాయల డబ్బుకు ఆశపడి వైసిపి నాయకులకు రిజిస్ట్రేషన్ చేయడం ఎంతవరకు సబబని భక్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. నవంబర్ నెల 4 వ తేదీన సామాజిక మాధ్యమంలో వచ్చిన వార్త ఆధారంగా రెవిన్యూ అధికారులు 5/11/2024 తేదీన సర్వేనెంబర్ 183 లో గల 8 సెంట్ల భూమిని సర్వే చేసి గ్రామకంఠంగా నిర్ధారించారు. ఆ భూమిని ఆలయానికి కేటాయిస్తామని భక్తులకు రెవిన్యూ అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం వైసీపీ నాయకుల డబ్బులకు దాసోహమై 26/11/2024 తేదీన అక్రమంగా కంచి వేసిన ఆకేపాటి రమేష్ రెడ్డి అనే వ్యక్తి పేరును పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చారు. ఆ సర్టిఫికెట్ ఆధారంగా రిజిస్ట్రేషన్ అధికారులు సైతం 07/12/2024 వ తేదీన అక్రమ రిజిస్ట్రేషన్ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీయడం దేనికి నిదర్శనమని వారు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి సదరు రిజిస్ట్రేషన్ ను రద్దు చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు. అక్రమ మార్గంలో భూమిని దారాదత్తం చేసిన రెవిన్యూ అధికారులపైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు మరియు అమ్మవారి భక్తులు కోరుతున్నారు.

# విజ్ఞం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలోని గురుజాడ నగర్ లో విజడం పాఠశాలలో అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు విజడం పాఠశాల యాజమాన్యం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హరిదాసు గంగిరెద్దు రైతు పల్లెపడుచు వేషధారణలతో అలరించారు. ఈ ఉత్సవాలలో పాఠశాల కరస్పాండెంట్ వలిమి రాధ మాట్లాడుతూ మన పండుగల్లో సంక్రాంతి పండుగ మన సంస్కృతిని ప్రతిబింబించే పండుగని. ఈ పండుగకు పల్లెల్లో ధన్య రాసులతో వర్ధిల్లుతాయని తెలిపారు. అనంతరం రంగవల్లుల పోటీలు నిర్వహించి ప్రతిభ కన భరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల అనంతరం పాఠశాల యాజమాన్యం అరిటాకుల మీద పిల్లలకు సంక్రాంతి పండుగ సందర్భంగా తేనేటి విందు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య బృందం టీచర్లు విద్యార్థుల తల్లితండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# ప్రైవేటు బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

**-జిల్లా రవాణా అధికారి ప్రసాద్**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సందర్భంగా ప్రైవేటు బస్సు యజమానులు ప్రయాణీకుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని జిల్లా రవాణా అధికారి ప్రసాద్ పేర్కొన్నారు. రవాణా ఛార్జీలు ఆర్టీసి బస్సుల ఛార్జీలతో సమానంగా ఉండాలని తెలియజేశారు. బస్సు యజమానులు ప్రయాణీకుల జాబితా ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలన్నారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కాల పరిమితి కలిగి ఉండాలని, వాహనానికి పన్ను సకాలంలో చెల్లించాలని తెలిపారు. అదే విధంగా వాణిజ్య వాహనాలు కలిగిన యజమానులు జనవరిలో పన్ను చెల్లించాల్సి ఉందని, కావున నెలాఖరు గడువు ముగియక ముందే పన్ను చెల్లించాలని కోరారు. వాహనానికి ఏవైనా పెండింగ్ చలాన్లు ఉంటే ముందే చెల్లించి తరువాత ఏ రకమైన సేవనైనా పొందవచ్చని తెలియజేశారు.

# సమన్వయంలో పనిచేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**సంతోషకర మన్నారు. జిల్లాలో కేంద్ర రాష్ట్ర పథకాలు వినాయక పథకాలను నిర్వహిస్తున్నాయి. వాటి అమలు, పథకాల అమలకు రావాల్సిన నిధులు ఏ విధంగా తీసుకురావాలి, క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఏ విధంగా నిధులు సమర్థవంతంగా ఉపయోగించాలన్నది ముఖ్య ఉద్దేశ్యం. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు మరియు పంచాయతీరాజ్ సంస్థలు, మున్సిపల్ బాడీ స్థానిక సంస్థలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులందరి మధ్య మెరుగైన సమన్వయం ఉండేలా జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం డ్వామా, పంచాయతీరాజ్, గృహ నిర్మాణం, జడ్పీ కి సంబంధించి జాతీయ రూబన్ పొజిషన్, గనులు భూగర్భం, గ్రామీణ నీటిపారుదల, వైద్య ఆరోగ్యం తదితర శాఖల వారీగా చైర్మన్ సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ సభ్యులు సమావేశంలో లేవనెత్తిన అంశాలన్నిటిని నోట్ చేసుకోవడం జరిగిందన్నారు. తంబళ్లపల్లిలో పోస్టుమార్టం, పీలేరులో 52 పడకల ఆసుపత్రిలో వైద్యులు అందుబాటు, ట్రామాకేర్ సౌకర్యం, శానిటేషన్ వర్కర్లు, 15 ఆర్థిక సంఘం నిధులకు పంచాయతీ కార్యదర్శుల సహకారం, జడ్పి నుంచి అనుమతులు ఇచ్చిన పనులను అమలు చేయడం గాని, సచివాలయంలో వెండర్స్ ద్వారా బిల్లులు అప్లోడ్ చేయడం, నందలూరు పిహెచ్సిలో మహిళా వైద్యురాలు ఏర్పాటు, రాయచోటి వేంపల్లి రోడ్డు, రాజంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి, బి కొత్తకోటలో పోస్టుమార్టం ఏర్పాటుకు ఏపీఎంఎస్ఐడిసి నుంచి నిధులు విడుదల, అలాగే పిహెచ్సిలో సమావేశ హాలు, రామసముద్రం మండలంలో ఆపరేషన్ కేంద్రం ఏర్పాటు తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి కేంద్రీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.. ఎంపీ లాడ్స్ కింద ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎంపీలు ప్రతిపాదించిన అత్యవసర పనులు ఏవైతే ఉన్నాయో వాటికి సంబంధించి పది రోజుల్లోగా డాక్యుమెంట్లు సిద్ధం చేసుకుని పరిపాలన అనుమతులు పొందేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సిపిఓకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, మండల అధ్యక్షులు, జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# బయట ఈ-స్టాంపులు కొనుక్కోపో..!

**(మొదటి పేజీ తరువాయి)** ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలక్షన్లో ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి వచ్చిన తరువాతరిజిస్ట్రర్లకు సంబంధించిన ప్రభుత్వ అనుమతుల పొందిన పత్రాలు ను సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు పంపిణీ చేసిన అధికారి మాత్రం సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు విక్రయించకుండా కార్యాలయం పరిసర ప్రాంతాలలో ప్రైవేట్ స్టాంప్ వెండర్ లకు స్టాంపు పత్రాలను విక్రయించినట్లు విశ్వనీయ సమాచారం. ఈ సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు సామాన్య ప్రజలకు సేవలు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సరైన సమాధానాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ఈ కార్యాలయము నందు ప్రైవేటు వ్యక్తుల హవానే కొనసాగుతోంది. బద్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు స్టాంపులు లేకపోవడంతో కార్యాలయం పరిసరాల ప్రాంతంలో స్టాంప్ వెండర్లు కొనుగోలుదాల వద్ద అధిక మొత్తంలో దోపిడీ చేస్తున్నారు . ఏకంగా కొనుగోలుదారుడు 100 రూపాయలు స్టాంపు కొనుగోలు చేస్తే 200 రూపాయలు డిమాండ్ చేస్తూ వారి వద్ద ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. 100 రూపాయలు స్టాంపుకు 200 చెల్లించాలా అని అడిగితే బుద్ధి పుడితే కొనుక్కో లేకుంటే నీ ఇష్టం వచ్చినోడికి చెప్పుకో అనే రీతిలో వాళ్ళు బెదిరించి అధిక మొత్తంలో కొనుగోలుదారుల వద్ద నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని బాధను వ్యక్తం చేస్తున్నారు .ఈ విషయంసంబంధిత సబ్ రిజిస్టర్ అధికారికి కొనుగోలుదారులు దృష్టికి తెచ్చినప్పటికీ అధికారి ఏమాత్రం పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వంలో రిజిస్టర్ కార్యాలయం నందు స్టాంపుల విక్రయాలు నిలిపివేసి వాటి స్థానములో తిరుపతికి చెందిన ఒక ప్రైవేటు ఏజెన్సీకి ఈ స్టాంపులని పేరు పెట్టి అప్ప చెప్పడంతో అప్పటినుంచి కొనుగోళ్లదారులకు కష్టాలు మొదలయ్యాయి. ప్రైవేట్ స్టాంపు వెండర్లు ఎందుకు అధిక మొత్తంలో తీసుకుంటున్నారని పలువురు ప్రశ్నించగా తిరుపతి వెళ్లి స్టాంపులు కొనుగోలు చేస్తున్నామని అనే సాకు తోవాటికయ్యే ఖర్చుతో పాటు మేము కూడా అదనంగా తీసుకుంటున్నాము అని బహిరంగంగా చెబుతూవినియోగదారుల వద్ద ప్రైవేట్ స్టాంప్ వెండర్లు వినియోగదారుల నుంచి అధిక మొత్తంలో స్టాంపులను విక్రయ ఇస్తున్నారని అదేవిధంగా స్టాంపుల కొరతసృష్టించి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని గమనించిన అప్పటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ స్టాంపు పేపర్లను రద్దుచేసి వాటి స్థానంలో మరల రిజిస్టర్ కార్యాలయం నందు విక్రయాలు నిర్వహిస్తామని కొనుగోలుదారుల అధిక మొత్తంలో వేచించి స్టాంపులనుకొనుగోలు చేయవలసిన అవసరం లేదని వారు ప్రజలకు హామీ ఇచ్చారుకూటమి ప్రభుత్వం వచ్చి వెంటనే ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్టాంపులను సంబంధిత రిజిస్టర్ కార్యాలయాలకు సరఫరా చేసినట్లు సమాచారం కానీ బద్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు ప్రభుత్వానికి సంబంధించిన స్టాంపులు లేవని అధికారులు బహిరంగంగా చెబుతున్నారు. కార్యాలయం నందు ఆ అధికారి అండదండలు పుష్కలంగా ఉండడంతో ప్రైవేటు స్టాంప్ వెండర్లు వారి ఇష్టానుసారంగా కొనుగోలుదారుల వద్ద అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి బద్వేల్ రిజిస్టర్ కార్యాలయం నందు స్టాంపులు అమ్మకాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పలువురు స్థానికులు కోరుకుంటున్నారు.

# దంచి కొడుతున్న చలి

**(మొదటి పేజీ తరువాయి)**వెలుతురును బట్టి, రాకపోకలు కొనసాగించక తప్పడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో చలి బారిన పడకుండా స్వెటర్లు, తలకు మంకీహాట్ ధరించి పనులు చక్క బెట్టుకుంటున్నారు. చలి నుండి ఉపశమనం పొందేందుకు చలి మంటలు వేసి,చలి కాచుకుంటున్నారు. ఉబ్బసము,శ్వాస కోస సంబంధ వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచన మేరకు వ్యవహరించాలని సూచిస్తున్నారు. నియమాలు పాటిస్తూ, ఔషధాలు తీసుకుంటూ చలి వేళల్లో ప్రజలు ఇంటికే పరిమితం అవుతున్నారు. ఏసీ లు, కూలర్ల స్విచ్ లపై వేలు పెట్టడానికి జంకుతుండగా, వేడి నీటికి గీజర్ ఆన్, ఆఫ్ తప్పడం లేదు. చలి తీవ్రత వల్ల రోడ్లపై చాయ్ వ్యాపారం ఉదయం, సాయంత్రం లాభసాటిగా కొనసాగుతుండగా, కూల్ డ్రింక్స్, ఫ్రూట్ జ్యూస్, శీతల పానీ యాల వ్యాపారం చితికలబడింది.

# భారీగా అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**(మొదటి పేజీ తరువాయి)**మాట్లాడుతూ అందిన సమాచారం మేరకు టీ.వేలమవారిపల్లె గ్రామ సమీపంలో అక్రమంగా 183 రేషన్ బస్తాలను ఐచర్ వాహనంలో తీసుకెళ్తుండగా వాటిని గుర్తించి డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం వేంపల్లిలోని పౌరసరఫరాల శాఖ గౌడన్ కు తరలించామన్నారు. వేంపల్లి చుట్టూ ప్రాంతాల ప్రజల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిసింది. ఇవి అనంతపురం జిల్లా ధర్మవరం గ్రామానికి చెందిన శ్రీనివాసులుగా గుర్తించామన్నారు. ఐచర్ వాహన డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. దీనిపైన పూర్తి విచారణ జరిపి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వారిని చట్టపరంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల తహసిల్దార్ హరినాథ్ రెడ్డి, ఆర్ ఐ లోకేష్,వీఆరోలు ఓబయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**నందు పర్యటిస్తూ పల్లె సీమల అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పల్లె పండుగ కార్యక్రమం చేపట్టారని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం నాడు వీరబల్లి మండలం,సానిపాయ గ్రామం,పెద్ద హరిజనవాడ,జింక హరిజనవాడ,జోగి మాలపల్లె, వెల్లులూరివారిపల్లె నందు పర్యటిస్తూ 15,80,000 లతో నిర్మించనున్న సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. అంతకుముందు గ్రామంలో పర్యటించిన ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలుకుతూ గజమాలతో చమర్తి జగన్ మోహన్ రాజు గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్డి %డ% గ్రామ స్పెషలాఫీసర్ రామచంద్రారెడ్డి,పంచాయతీరాజ్ ఏ.ఈ నాగూర్ భాష, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, మరియు సచివాలయ సిబ్బంది,మండల పార్టీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు,మండల పార్టీ ఉపాధ్యక్షులు దుర్గం ఆంజనేయులు,మాజీ సర్పంచ్ నేతి వెంకటరమణ, మండల బీసీ నాయకులు జయరాం యాదవ్,కాంట్రాక్టర్ లక్ష్మణ రాజు,నాగేశ్వర్ నాయుడు,వార్డు మెంబర్ వెంకటేష్,వార్డు మెంబర్ పైడి వెంకటయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు శివకుమార్ నాయుడు, వీరబల్ల గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి,నందకుమార్ నాయుడు,నాగ సుబ్బానాయుడు,తెలుగు యువత జిల్లా కార్యదర్శి నేతి రమేష్,రఘు నాయుడు, మనోజ్, పోకల సిద్ధ నాగయ్య,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, ARIF SICANDAR (OLD NAME), PASSPORT NO. NO421517, D.NO.2/125, OBILI, PENAGALUR (M), ANNAMAYYA (DT), A. P. HEREBY CHANGED MY NAME AS SHAIK SIKINDER (NEW NAME)

# హైందవ శంఖారావ సభ విజయం ప్రతి హిందువుకి గర్వకారణం



– విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్ వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన హైందవ శంఖారావ సభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి లక్షలాదిగా తరలి వచ్చి జయప్రదం చేసిన హిందూ బంధువులందరికీ విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్,జిల్లా కార్యదర్శి సోంపల్లి సురేష్ బాబులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.గురువారం స్థానిక మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసి మార్గదర్శనం అందించిన విశ్వ హిందూ పరిషత్ కేంద్రీయ పెద్దలకు,గత మూడు మాసాలుగా ఈ కార్యక్రమ విజయవంతం చేయడానికి నిరంతరం పనిచేసిన వివిధ సంస్థల కార్యకర్తలు హిందు బంధువులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అంతేకాకుండా సభలో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించిన కళాకారుల బృందానికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగడానికి సహకరించిన ప్రభుత్వానికి,ప్రజా ప్రతినిధులకు,ఆర్థిక సహకారం అందించిన దాతలకు,వాహనాలు ఏర్పాటు చేసిన వివిధ సంస్థల అధిపతులకు,సభా నిర్వహణకు స్థలాన్ని అందించిన సభాధ్యక్షులు గోకరాజు గంగరాజుకి,సభా నిర్వహణకి సంపూర్ణ సహకారం అందించిన ఎస్.ఎల్.వి లైలా గ్రీన్ మెడోస్ సంస్థకు,పోలీసు,రెవెన్యూ,వైద్యఆరోగ్య,రైల్వే,నగర కార్పొరేషన్ మరియు కేసరపల్లి పంచాయితీ అధికారులకు,మీడియా మరియు సోషల్ మీడియా ప్రతినిధులకు విశ్వ హిందూ పరిషత్ ధన్యవాదాలు తెలియజేస్తున్నదన్నారు.అలాగే తిరుపతి తిరుమలలో జరిగిన తొక్కిసలాట ఘటనలో స్వామివారి భక్తులు మృతి చెందడం విచారకరమని,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు ఘనస్వాగతం : పోతు గుంట రమేష్ నాయుడు

**రాజంపేట ,మేజర్న్యూస్ :** హర్యానా రాష్ట్ర గవర్నర్మాజీ కేంద్రమంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండారు దత్తాత్రేయ గారు నేడు ఒక ప్రైవేటు కార్యక్రమానికి రాజంపేటకు వచ్చిన సందర్భంగా వైబియన్ పల్లి గ్రామంలో కి రావడం జరిగింది ఈ సందర్భంగా రాజంపేటలోని బిజెపి నాయకులు కార్యకర్తలు పుర ప్రముఖులు వారికి ఘన స్వాగతం పలకడం జరిగింది . బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆదినారాయణ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి పాపయ్య బిజెపి జాతీయ మాజీ కౌన్సిల్ సభ్యులు పి నాగేశ్వరరావు పి కృష్ణ యాదవ్ షబ్బీర్ అహ్మద్ హిమగిరి పట్టణ ప్రధాన కార్యదర్శిలు వివి రమణ పెనుగొండ రమణ కలిసి వారికి చిత్రమాలికను అందజేయడం జరిగింది.



# హుబ్లీ ఇంటర్ సిటీని నిలపాలని గుంతకల్ రైల్వే డిఆర్ఎంకు డిఆర్యుసిసి సభ్యులు వినతి

**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట, రైల్వే స్టేషన్ తనిఖీ చేసేందుకు గురువారం రైల్వే స్టేషన్ కు విచ్చేసిన డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తను గుంతకల్ రైల్వే డిఆర్యుసిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి శాలవా, వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో ఘనంగా సత్కారించారు. అనంతరం రాజంపేట, రైల్వేకోడూరు రైల్వే స్టేషన్ లలో కరోనా ముందు నిలుపుతున్న రైళ్లను యాదావిధంగా నిలపాలని గుంతకల్ డివిజన్ రైల్వే బోర్డు సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి డిఆర్ఎం



చంద్రశేఖర్గుప్తానుకోరారు.రాజంపేట, రైల్వే కోడూరు, నందలూరు, పుల్లంపేట, శెట్టిగుంట, స్టేషన్ లలో సమస్యలను క్షుణ్ణంగా వివరించి పుల్లంపేట, శెట్టిగుంట స్టేషన్ లలో నద్యాల, రేణిగుంట డెమో రైళ్లు నిలపాలని శెట్టిగుంటలో నివాసం ఉంటున్న శిల్పకళాకారులకు తిరుపతి రైల్వేస్టేషన్లో స్టాల్స్ ఎర్పాటు చేయాలని కోరారు ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ కు ముందు నందలూరు,రాజంపేట,ఓబులవారిపల్లి, రైల్వే కోడూరులలో,రెడ్డిపల్లిస్టేషన్లలోనిలుపుతున్న ఎక్స్ప్రెస్, ఇంటర్సిటీ,అరకోణంలను నిలపాలని కొరమన్నారు వినతిని పరిగణలోకి తీసుకున్న డిఆర్ఎమ్ సానుకూలంగా స్పందించారన్నారు, ఈ కార్యక్రమంలో పల్లపు జనార్ధన తదితరులు పాల్గొన్నారు.

# మామిడి పంట రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపైన శిక్షణ



**చిన్నమండెం మేజర్న్యూస్ :** మండలంలో కొత్తపల్లి సాకిబండ యూనిట్ పరిధిలో ఉన్న మామిడి రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాల పైన రైతు సాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి గీత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాలు పొందాలని మన ఆరోగ్యాలతో పాటు నేల ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు. ప్రతి రైతు ద్రవ జీవామృతం మరియు ఘనజీవామృతం వేసుకుని భూసారాన్ని పెంచుకోవాలని చెప్పారు.ప్రకృతి వ్యవసాయ మండల టీం లీడ్ చందు రెడ్డి మామిడి పంటలో పాటించవలసిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకు తెలియజేశారు. మామిడిలో వచ్చే ప్రధాన పురుగులు తెగుళ్ల నివారణకు ప్రకృతి వ్యవసాయ కషాయాలు ద్వారా ఏ విధంగా నివారించుకోవచ్చు అనేది క్లుప్తంగా వివరిం చారు. మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ పద్మావతి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో రైతులు పండించినటువంటిఉత్పత్తులకు మార్కెటింగ్ లో ఉన్న అవకాశాలు సర్టిఫికేషన్ ఎలా చేసుకోవాలో తెలియజేశారు. మామిడి పంటలో ప్రకృతి వ్యవసాయం చేస్తూ తన తోట రైతులకు ఆదర్శంగా ఉన్నఉత్తమ రైతుగా మురళి కృష్ణని ఈ సందర్భంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు, ప్రకృతివ్యవసాయ సిబ్బంది, ఇంటర్న్లు, పాల్గొన్నారు.

# జడ్పీ హెచ్ గర్ల్స్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

– ఆకట్టుకున్న గొబ్బెమ్మలు

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్న్యూస్ :** రైల్వేకోడూరుపట్టణంలోజెడ్పీహెచ్ గర్ల్స్ హైస్కూల్లో ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులు స్థానిక మండలంలోని పాఠశాల నందు ఘనంగా నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు మామిడి ఆకులు, అరటి పిలకలతో పాఠశాలను అందంగా ముస్తాబు చేశారు. పాఠశాల యజమాన్యం విద్యార్థులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ పోటీలు విశేషంగా అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. భోగి మంటలను వేశారు. చిన్నపిల్లలకు భోగిపండ్లను సాంప్రదాయబద్ధంగా తలపై పోసిన కార్యక్రమంవిశేషముగాఆకట్టుకుంది. కోడిపందాలు, హరిదాసుకీర్తనలుఅలరించాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి విశిష్టత, గొప్పతనం తెలియజేసేందుకు ముందస్తు సంక్రాంతి సంబరా లను పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. సాంప్ర దాయబద్ధంగా గొబ్బెమ్మల ఉత్సవం పాఠశాలలో నిర్వహించిన మొత్తం కార్యక్రమానికి గొబ్బెమ్మల ఉత్సవము ప్రధాన ఆకర్షణగా నిలచింది. విద్యార్థులు భక్తి శ్రద్ధలతో పసుపు



కుంకుమ తంగేడు పూలు గురువింద గింజలు తెల్లబట్ట ఇతరపుష్పాలతో అందంగా తయారుచేసిన గొబ్బెమ్మనుజల్లెడలోఉంచారు. అందంగాలం కరించిన ముగ్గు మధ్యలో గొబ్బెమ్మలను ఉంచి, విద్యార్థులుఆడిపాడారు.చివరగాగొబ్బెమ్మనిమజ్జన కార్యక్రమంనిర్వహించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుతదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అడవికి నిప్పు పెడితే కఠిన చర్యలు తప్పవు

సిద్దవటం అటవీశాఖ రేంజర్ బి. కళావతి



**సిద్దవటం మేజర్న్యూస్ :** అడవికి నిప్పు పెడితే కఠిన చర్యలు తప్పవని సిద్దవటం అటవీశాఖ రేంజర్ బి. కళావతి హెచ్చరించారు. సిద్ధవటం మండలంలోని ఎస్. రాజంపేట, వంతాటిపల్లి గ్రామాలలో గురువారం సిద్ధవటం అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవిలో అగ్ని ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ అడవికి నిప్పు పెట్టడం వల్ల అనేక నష్టాలు జరుగుతాయన్నారు. అటవీ సంపద, వానమూలికలు, జంతువులు, పక్షులు, జీవరాసులు అగ్నికి ఆహుతి అవుతాయని వివరించారు. భక్తులు, ప్రయాణికులు బీడీలు, సిగరెట్ లాంటివి అడవిలో వెలిగించరాదని, అగ్ని కారక వస్తువులు వెంట తీసుకు రాకూడదన్నారు. అడవికి ఎవరైనా నిప్పు పెడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కె ఓబులేష్, సిద్ధవటం ఫారెస్ట్ బీటు అధికారి బి. పెంచల్ రెడ్డి, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాలంటీర్ల విభాగం అధ్యక్షునిగా బిల్లా నరేష్ కుమార్



**రాజంపేట,మేజర్న్యూస్ :** వైయస్సార్సీపీ అన్నమయ్య జిల్లా వాలంటీర్ల విభాగం అధ్యక్షునిగా రాజంపేటకు చెందిన బిల్లా నరేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయంనుండి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈసందర్భంగానరేష్కుమార్ మాట్లాడుతూ తనమీద నమ్మకముంచి తనకు పార్టీ బాధ్యతలు అప్పగించి నందుకు చాలా ఆనందంగా ఉందని ఎందుకు సహకరించిన రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి కి, మున్సిపల్ చైర్మన్ ఓలా శ్రీనివాసుల రెడ్డి తో పాటు ఎంపీ మిథున్ రెడ్డి మరియు ఇతర పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, తనకు అప్పజెప్పిన బాధితులను సమర్థవంతంగా నిర్వహించి పార్టీకి మంచి కార్యకర్తగా పని చేస్తానని ఆయన తెలియజేశారు. 2029లో తప్పనిసరిగా వైసిపి అధికారంలోకి వస్తుందని అందుకోసం నాయకుల సూచనల మేరకు తన శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

# మగవారికి మాత్రమే ప్రవేశం

**రైల్వేకోడూరు (రూరల్) మేజర్న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో పుల్లంపేట మండలం తిప్పాయపల్లెలో వెలసిన సంజీవ రాయుడు స్వామి ఆలయంలో మగవారికి మాత్రమే ప్రవేశాన్ని కల్పించారు. ప్రతి ఏడాది సంక్రాంతికి ముందు వచ్చేఆదివారం మగవారే పొంగళ్ళు ను పెట్టి సంజీవ రాయుడుస్వామికినైవేద్యంగాసమర్పించి మొక్కులను భక్తితో తీర్చుకుంటారు. ప్రతిజనవరి25పురుషుల మాత్రమే పొంగళ్ళు పెట్టి స్వామివారికి నైవేద్యంగా సమర్పిస్తారు. జనవరి 11వ తేదీ రాత్రి నుంచి భజనలతో, కోలాటాలతో ఆర్భాటంగా అంబరంగ వైభవంగా స్థానిక ప్రజలు ఆనంద హోత్సాలతో సంజీవరాయ దేవునికి భక్తి రహితంగా భజనలతో అంగరంగ వైభోగంగా భక్తాదులు, స్థానికులు భక్తి రహితంగా, నియమ నిష్టాలతో నిర్వహిస్తారు.



# విద్యుత్ సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గోట్టిపాటి రవి కుమార్‌ని కలిసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గంలోని గత 20 సం వత్సరాలుగా పరిష్కారం కానీ పలు విద్యుత్ సమస్యల పై వ్యవసాయం చేసే రైతులకు కరెంట్ కొరత చాలా వరకు ఉందని పుల్లంపేట, రైల్వే కోడూరు, పెనగలూరు, చిట్వేలి, ఓబులవారిపల్లి మండలాలలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయి అని,11 విద్యుత్ సబ్ స్టేషన్లు ఎక్కడైతే అవసరమో అక్కడ ఏర్పాటు చేయాలని ఆంధ్ర రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గోట్టిపాటి రవి కుమార్‌కి తెలిపిన ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , టిడిపి యువ నాయకులు ముక్కా విశాల్ రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు కాలిపోతే కొత్తవి రావడానికి ఎక్కువ సమయం తీసుకుంటున్నారని, రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని మంత్రికి తెలిపారు, రైతులకు ఇబ్బందులు కలగకుండా 11 సబ్ స్టేషన్ లు వెంటనే ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలనీ మంత్రికి తెలిపారు సానుకూలంగా స్పందించిన మంత్రి రైల్వేకోడూరు నియోజకవర్గానికి అభివృద్ధికి అతి త్వరలోనే ఏమేమి కావాలో అవన్నీ ఏర్పాట్లు చేస్తామని 11 సబ్ స్టేషన్‌లు కూడా పార్పాటు చేస్తాను అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కి,ముక్కా విశాల్ రెడ్డికి మంత్రి తెలిపారు.

# వైకుంఠ ఏకాదశికి బ్రహ్మాండమైన ఏర్పాట్లు

– పరిశీలించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దఎత్తున భక్తులు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ దర్శనానికి రావడం ఆనవాయితీగా జరుగుతుందని,ఆలయంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను పోలీసులు,ఆలయ అధికారులు, మున్సిపల్ పారిశుద్ధ్య సూపర్వైజర్లతో కలసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పరిశీలించారు.వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పెద్దఎత్తున వైకుంఠ ఏకాదశికి భక్తులు వస్తున్న నేపథ్యంలో ఆలయంలో పోలీస్ బందోబస్తు,బారికేడ్లు ఏర్పాటు, అన్న ప్రసాదాల పంపిణీపై ఆరా తీశారు. బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరు మంది భక్తులు మృతి చెందడంతో రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం ప్రభుత్వం వైకుంఠ ఏకాదశి సందర్భంగా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని,ఇందులో భాగంగా ఏర్పాట్లను పరిశీలించడం జరుగుతుందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు.మదనపల్లి నియోజకవర్గం ప్రజలకు ముందస్తుగా వైకుంఠ ఏకాదశి శుభాకాం క్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ,ఆలయ అర్చకులు గోవర్ధన్,ఎండోమెంట్ సిబ్బంది రాజశేఖర్,అంకయ్య,సాయిచిత్ర భాస్కర్, షంషీర్, రఘుపతి నాయుడు,జెసిబి వేణు,శ్రీరామ్ వినోద్, నాగమణి, నాయి బ్రాహ్మణ సంఘం మంజునాథ్,సురేందర్ రెడ్డి,గురుమూర్తి,పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజు హై స్కూల్‌లో సంబరంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేటపట్టణంలోని రాజు హై స్కూల్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల సిఈఓ రఘురామరాజు, హెచ్ఎం మోహన్ రెడ్డి, ఇంచార్జ ఎస్ఎండి.హబీబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో విద్యార్దులు గ్రామసీమలను తలపించేలా వేషధారణలతో అలరించారు. అలనాటి రోజులను తలపించేలా భోగి మంటలు వేసి, పొంగల్లు పెట్టీ, జానపద నృత్యాలతో అలరించారు. అలాగే ఉపాద్యాయులు చిన్నపిల్లలకు రేగిపండ్లు పోసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు కృష్ణవేణి,రతిదేవి,రాజేశ్వరి,మాలతి,చందన,సోని తదితరులు పాల్గొన్నారు.

# తపస్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కలికిరి మేజర్ న్యూస్ :** కలికిరి రెడ్డి వారిపల్లెలో తపస్య పాఠశాల నందు సంక్రాంతి సంబరాలను పాఠశాల అదినేత రామాంజులు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.సంక్రాంతి యొక్క ప్రాముఖ్యతను గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.ముందస్తుగా పాఠశాల ఆవరణమంతా రంగురంగుల రంగవల్లికలు, గొబ్బెమ్మలతో అలంకరించారు.చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోసి, బోగి మంటలు వేశారు.అలాగే హరిదాసు, పతంగులు, గంగిరెద్దులతో, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆ ప్రాంతం అంతా ముస్తాబ యింది.ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ తెలుగు వారి సంప్రదాయ దుస్తుల తో తెలుగు పండుగ ఉట్టిపడేలా కనిపించారు. విద్యార్థులందరూ సంక్రా ంతి పండుగకు అనుగుణంగా సాంస్కృతిక కార్యక్ర మాలతో,నృత్య ప్రదర్శనతో, డప్పు వాయిద్యాలతో అలరించి అందరిని మైమరిపించారు.ఈ కార్యక్రములో క్యాంపస్ ఇంచార్జ్ శివప్రసాద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందరూ పాల్గొన్నారు.



# ప్రత్యూషలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేటలోని శ్రీ ప్రత్యూష హైస్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, గాలిపటాలు తయారు చేయడం అలాగే భోగి మంటలు వేసి పిల్లలకు ప్రసాదం వండి పంచారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం వల్ల మన యొక్క నాగరికత అంతరించిపోకుండా ఉంటుందని హాజరైన తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్ ప్రధాన ఉపాధ్యాయుడు నరసింహులు ఉపాధ్యాయులు వాసుదేవరాజు, రవీంద్రబాబు, మస్తాన్ బాబు ,రహిమాన్, మహబూబ్బి, రాధా, గంగా, నాగలక్ష్మి, ప్రసన్న, బాలకృష్ణ, షబీనా, బాబి, స్వప్న, సుజాత, రజిని ,రెడ్డమ్మ మొదలగు వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విజ్ డమ్ విద్యాసంస్థలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక పట్టణమునందలి గాంధీనగర్ విజ్ డమ్ సి సీబీఎస్‌ఈ స్కూల్ మరియు పాతబజారు నందలి విజ్ డమ్ సెంట్రల్ స్కూల్ నందు ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను జరిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.డా.బ్రహ్మకుమారి, డా విరోనిక రెడ్డి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి విజ్ డమ్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ టి ప్రదీప్ అధ్యక్షత వహించి సంక్రాంతి పండుగ విశిష్టతను, ప్రాముఖ్యతను వివరించారు. ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, భోగిమంటలు, హరిదాసు కీర్తనలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమము నందు విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టి.ప్రదీప్ గారు,అడ్మిన్ డైరెక్టర్ టి.మదన్ మోహన్ , ప్రిన్సిపాల్ టి. ప్రియాంక ,అకాడమీకి ఇంచార్జ్ పి. ముఖేష్ , మరియు అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, పురప్రముఖులు పాల్గొని సంక్రాంతి సంబరాలను విజయవంతం చేసారు



# రీ సర్వే పైన అపోహాలు వద్దు

**రామాపురం మేజర్‌న్యూస్:** భూమి రీసర్వే పైన ప్రజల్లో అపోహాలు భయాందోళన వద్దని రాయచోటి ఆర్డిఓ శ్రీనివాసులు అన్నారు మండలంలో గతంలో జరిగిన రీ సర్వేలో మిగిలిన మూడు రెవిన్యూ గ్రామాలలో తిరిగి రీ సర్వే జరుగుతుందని ఎలాంటి అపోహలకు భయాందోళన చెందవలసిన పనిలేదని రాయచోటి ఆర్డిఓ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు ఈ పర్యాయము ప్రభుత్వం పక్కగా రీ సర్వే కార్యక్రమం చేపడుతుందన్నారు 20 తేదీన నల్లగుట్ట పల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో ప్రారంభిస్తున్నారు ప్రజలు రీ సర్వే సమయంలో తమ భూములు వద్ద ఉండి పక్కగా చేయించుకోవాలన్నారు ఈ ర్యాలీలో తహశీల్దార్‌రామాంజనేయులు రీ సర్వే డిటి ఆర్ఐ విఆర్వోలు పాల్గొన్నారు



# సయ్యద్ మెహతాజ్ బేగం ఆధ్వర్యంలో సంఘసంస్కర్త షేక్ ఫాతిమా జయంతి వేడుకలు



**రైల్వే కోడూరు(రూరల్) మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజబేగం ఆధ్వర్యంలో ఆధునిక భారతం మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు బేటి పడావో అని నినాదించిన సంఘసంస్కర్త షేక్ ఫాతిమా జయంతి వేడుకలు స్థానిక రైల్వేకోడూరు మండలంలోని ఉర్దూ స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు.అనంతరం టిడిపి మహిళా మైనారిటీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ భారతదేశ సంఘ సంస్కర్తలు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వీళ్ళిద్దరితో కలిసి ఎన్నో సంఘసంస్కరణలు చేపట్టి ఆనాడు ముస్లిం సమాజంలో మహిళలు బయటకి రావడమే గొప్ప మరి ముఖ్యంగా స్కూల్ లకు , చదువుకు ముస్లిం ఆడపిల్లలు దూరంగా ఉండేవాళ్లు ఆ సమయంలో షేక్ ఫాతిమా బయటికి వచ్చి బేటి పడావో అని నినాదించి ఆనాడు ముస్లిం మహిళలను, ఆడపిల్లలను స్కూలుకు వెళ్లేలా ప్రోత్సహించి ఆధునిక విద్యను అభ్యసించేలా వాళ్లకు ఒక వేదికను కల్పించి ఆనాడు వాళ్లు సమాజంలో తలెత్తుకొని జీవించేలాసంఘసంస్కరణలుచేసినగొప్ప మహోన్నతమైనవ్యక్తిత్వంకలిగిన సంఘసంస్కర్త షేక్ ఫాతిమా అని పేర్కొన్నారు. ఈనాటి ఆధునిక సమాజంలో ప్రతి ముస్లిం ఆడబిడ్డ షేక్ ఫాతిమాని ఆదర్శంగా తీసుకోవాలని అసమాన తలను బద్దలు కొట్టి ప్రతి రంగంలో రాణించాలని మరీ ముఖ్యంగా స్కూలుకు వెళ్లి ఆధునిక విద్యను అభ్యసించి నవయుగ సమాజంలోఅడుగులువేయాలని ఆమె సూచించారు. షేక్ ఫాతిమాలాంటివ్యక్తులుయుగానికిఒక్కరూ పుడతారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మనం కూడా మంచి నడవడికతో ముందుకు నడవాలని సమాజంలోజరిగేబాలబాలికల,స్త్రీలపై అన్యాయాలను ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని తెలుగుదేశం మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతా బేగం కోరారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి ముందస్తు వేడుకలు

## కళాశాల చైర్మన్ సి బి రాజగోపాల్ రెడ్డి

కమలాపురం, మేజర్‌న్యూస్ : స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను కమలాపురం డిగ్రీ కాలేజ్ నందు ముందస్తుగా నిర్వహిస్తున్నామని కళాశాల చైర్మన్ సిబి రాజగోపాల్ రెడ్డి తెలిపారు గురువారం డిగ్రీ కళాశాల నందు స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకుల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సం వత్సరం జనవరి 12వ తేదీన ఈ ఉత్సవాలలో భాగంగా దేశమంతటా ఘనంగా జాతీయ యువజన దినోత్సవం గా పాటిస్తారు ఈ ఉత్సవాల ను ముందస్తుగా కమలాపురం డిగ్రీ కాలేజి ఆడిటోరియంలో విద్యార్థిని విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారనారు. నిరుపేద దీన జనులకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు స్వామివివేకానందుడని, ఆ మహనీయుని అడుగుజాడల్లో విద్యార్థిని విద్యార్థులు నడవాలన్నారు. మరో ముఖ్యఅతిథి మామిళ్ళ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత ప్రపంచీకరణ నేపథ్యంలో అనేక అస్తవ్యస్త జీవనశైలితో పెడదోవ తొక్కుతున్నదన్నారు. యువత చిన్న చిన్న సమస్యలను కూడా పెద్దవిగా భావించుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ధీరత్వాన్ని యువకుల హృదయాల్లో ప్రతిష్టించడాన్ని వివేకానందుడు ఒక యజ్ఞంలా పని చేశారన్నారు. శరీ రాన్ని. బుద్ధిని.




ఆధ్యాత్మికతను బలహీనపరిచే దేన్నైనా విషంలా తిరస్కరించాలన్నారు. బలమే జీవనం. బలహీనతే మరణం. దేనికి భయప డకూడదని మీరు అద్భుతాలను సాధించగలరని అన్నారు. వివేకానం దుడు యువతను జాగృతపరిచిన తీరు అమోఘం. అందుకే ఆ మహనీయుడు జన్మదినం జనవరి 12న భారత ప్రభుత్వం 1984లో జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించిందన్నారు. మనం 1985 నుంచి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ జి. శివరామిరెడ్డి. సి.చంద్రశేఖర్,గంగాధర్, రెడ్డి సురేష్ చెప్పలి చక్రపాణి, నిఖిల్ రెడ్డి కాలేజీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బోనాల గ్రామంలో రీ సర్వే గ్రామసభ

లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలో బోనాల గ్రామంలో రీ సర్వే గ్రామసభలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ ఈశ్వరయ్య పాల్గొన్నారు. తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ మన లింగాల మండలం సంబంధించి ఫస్ట్ రీసర్వే గ్రామం మీ బోనాల గ్రామంలో ఈనెల 22 వ తేదీ నుండి మీ గ్రామంలో అన్ని సర్వే నెంబర్లకు సంబంధించి రీ సర్వే చేస్తామని ఆయన అన్నారు. ఈ రైస్ సర్వేలో మూడు టీములు ఏర్పడి ఒక్కొక్క టీం రోజుకు 20 ఎకరాలు చేయాలని అలా మూడు టీములు కలిపి 60 ఎకరాలు చేయాలని గవర్నమెంట్ ఆర్డర్ అని ఆయన అన్నారు. ఇలా చేసిన తర్వాత ఇవి ఆన్లైన్లో ఫీడ్ చేయాలని అన్నారు. వీటికి సంబంధించి ప్రతి ఒక్క రైతు వీఆర్వోలకు గాని సర్వేయర్లకు గాని ప్రతి రైతు సహకరించాలన్నారు. ఆ సర్వే నెంబర్లకు నోటీసులు ఇస్తాము ఆ నోటీసు ఇచ్చిన వారు మాత్రం పట్టాదార పాసు బుక్కు, ఆధార్ కార్డు, అకౌంటు, నోటీసు, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, తీసుకొని వారి పొలం దగ్గరికి వస్తే అవి రెవిన్యూ వారు తీసుకుని



మీ భూమి రీ సర్వే చేసి రీ సర్వే అయిన తర్వాత మీకుకొత్త పట్టాదారు పాస్ బుక్కులు వస్తాయని తాసిల్దార్ ఈశ్వరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి, హేమలత, డిప్యూటీ రీసర్వేర్ రమణారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, డివిజన్ సర్వేర్, మండల సర్వే, ప్రభావతి, విలేజ్ సర్వేయర్లు, రామ పుల్లయ్య,వీఆర్వోలు, వీఆర్ఏలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పుత్తాను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఇండస్ట్రియల్ చైర్మన్

కమలాపురం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ని మరియు ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి ని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ చైర్మన్ రామరాజు మర్యాదపూర్వం కలిశారు గురువారం పార్టీ కార్యాలయం వచ్చిన ఆయనను పుత్త నరసింహారెడ్డి సన్మానించారు అనంతరం కమలాపురం రైల్వే గేటు వద్ద వెలసిన శ్రీ రాధక్రిష్ణ స్వాముల వారి మందిరములో పూజలో శ్రీ పుత్తా నరసింహారెడ్డి తో పాటు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త నరసింహారెడ్డి కలసడం చాలా సంతోషంగా ఉందన్నారు రాజకీయాల్లో సీనియర్ నాయకుడిగా ఉంటూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని కొనియాడారు ఎక్కడ లేని విధంగా కమలాపురంలో రాధాకృష్ణ ఆలయాన్ని నిర్మించి ప్రతి సంవత్సరము వార్షికోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టడం చాలా అభినందనీయం అన్నారు ద్వారా స్వామి వారి దర్శించుకోవడం గొప్ప పుణ్య కార్యక్రమాన్ని అందులోనూ శ్రీ రాధాకృష్ణ ఆలయంలో ఉత్తరాద్వారం ద్వారా దర్శించుకుంటే శ్రీమహా విష్ణువును నేరుగా చూసినవారముగా ఎంతో పుణ్యఫలం వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కమలాపురం తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేటి దిన పత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంచూరి సూర్యనారాయణ రెడ్డి , అరవ శ్రీనివాసులు రెడ్డి

అట్లూరు, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రముఖ క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్య నారాయణ రెడ్డి, టిడిపి నాయకులు రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసుల రెడ్డి లు గురువారం ఆయన నివాసంలో ‘ నేటి దినపత్రిక సూర్య’ క్యాలెండర్ 2025ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనతి కాలంలోనే నేటి దినపత్రిక సూర్య ప్రజాదరణ పొందుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజలకు ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ సంచలన కథనాలను ప్రచురిస్తూ ప్రజలను చైతన్య పరచడంలో నేటి దినపత్రిక సూర్య ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు టిడిపి మండల యువ నాయకుడు పాలకొండ రాజశేఖర్ రెడ్డి చరవాణిలో మాట్లాడుతూ నేటి దిన పత్రిక సూర్య ఈ ప్రాంతంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుందని పాఠకుల ఆదరాభిమానాలను పొందుతూ గత 18 సంవత్సరాలుగా పత్రికా రంగంలో నేటి దినపత్రిక సూర్య గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టిలకి తీసు



కెళ్లడంలో ఇలాగే ముందుకు కొనసాగాలని ప్రజలకు ఉన్న సమస్యల పట్ల వార్తలను ప్రచురించడంలో ముందుండాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, సుంకర భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



కడప, ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : నగరంలోని సాయిబాబా పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు ఈ కార్యక్రమంలో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి ముఖ్యఅ అతిథిగా పాల్గొని పెద్ద పండుగ ఆవశ్యకతను తెలియజేస్తూ సంక్రాంతి రోజు. గంగిరెద్దుల హరిదాసుల సందడి భోగిపండ్ల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు అలాగే పల్లె ప్రజలు ఆనందోచాలతో మూడు రోజులు పాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి అని ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు మరో ముఖ్య అతిథి 45వ డివిజన్ కార్పొరేటర్ ఎం.వి. శ్రీదేవి మాట్లాడుతూ ఈ సంక్రాంతి కి రైతులు తాము కష్టపడి పండించిన పంటలను ఇంటికి తెచ్చి ఆ కష్టాన్నంతా మరిచి పండుగను చాలా సంతోషంగా జరుపుకుంటారని రైతన్నలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇక్కడికి విచ్చేసిన విద్యార్థుల తలిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సాయిబాబా విద్యాసంస్థలు వైస్ చైర్మన ఎం.వి సాయి సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సాయిబాబా పాఠశాల యందు గత ఎన్నో సంవత్సరాల నుంచి మన గొప్ప పండగల సాంప్రదాయ వేడుకలను మీకు తెలియజేస్తూ మన సాయిబాబా పాఠశాల యందు జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సుబ్బరాయుడు ఉపాధ్యాయులు విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. చివరిగా సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని చేసిన గంగిరెద్దుల విన్యాసాలు చిన్నారి హరిదాసుల సందడి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆ కొట్టుకున్నాయి.

# శ్రీ రామాపురం క్షేత్రంలో నేడు ఉత్తర ద్వారా దర్శనం

కమలాపురం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో వెలసివున్న శ్రీ మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చిన భక్తులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం కోసం వచ్చే భక్తులకు క్యూలైన్లు పచ్చతరమాలతో ముస్తాబవుతుంది కావున భక్తులందరూ ఉత్తర ద్వారం ద్వారా మోక్ష నారాయణ స్వామిని దర్శించుకుంటే వెయ్యి మహాలయాల్లో మహా పుణ్యఫలం లభిస్తుందని తెలిపారు కావున ఈ ఆలయానికి ఉదయం ఐదున్నర గంటల నుంచి సాయంత్రం 6 వరకు ఈ ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించాం జరుగుతుందని పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.



# శ్రీనివాస పాఠశాలలో సంక్రాంతి ఉత్సవాలు



వేంపల్లి,మేజర్‌న్యూస్: స్థానిక శ్రీనివాస పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు కరస్పాండెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిల్లల వేషధారణలు భోగిమంటలు వేసి పండుగ వాతావరణం లో కార్యక్రమాలు నిర్వహించారు పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు పిల్లల సాంప్రదాయమైన దుస్తులు ధరించి వారు వేసిన రంగవల్లులు అధ్యాపకులను తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి వారి సృజనాత్మకత కు కరస్పాండెంట్ ప్రశంసలు కురిపించారు భోగిమంటల చుట్టూ విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి పండుగను ఆత్మీయ వాతావరణంలో జరుపుకున్నారు.

# కుప్పాల పల్లెలో లేగ దూడల మహోత్సవం



వేంపల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కుప్పాలపల్లి గ్రామంలో రాష్ట్రీయ గోకుల మిషన్, ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ, ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాతీయ కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. 42 కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడలను వారు ప్రదర్శించారు. లేగ దూడలను పరిశీలించి ఆరోగ్యవంతంగా ఉండే వాటికి మొదటి బహుమతి రెండో బహుమతి మూడో బహుమతులుగా లేగ దూడల యజమానులకు అందజేశారు. ఇందులో పాల్గొన్న మిగతా పాడి రైతులకు బహుమతులతో ప్రోత్సాహాన్ని ఇచ్చారు. పులివెందుల ఉపసంచాలకులు డాక్టర్ మంగేశ్వరరావు మాట్లాడుతూ పశువులు ఎదకు రావడానికి యద లక్షణాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. సహాయ సంచాలకులు డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ పశువులలో మేలైన యాజమాన్య పద్ధతులు ఏడాదికి ఒక దూడ ప్రాముఖ్యతను వివరించారు. కడప డి ఎల్ డి ఏ డాక్టర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం లింగ నిర్ధారత వీర్యం ప్రవేశ పెట్టారనీ సబ్సిడీ రూ.850లు కాగా రైతులు రూ.500 చెల్లిస్తే లింగ నిర్ధారిత వీర్యం అందిస్తుందన్నారు. వాటి ప్రాముఖ్యతను రైతులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ సాదిక్ భాషా మాట్లాడుతూ లేక దోడల సంరక్షణ దూడల యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు డాక్టర్ బజ్జ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పసురులో వచ్చే గర్భకోష వ్యాధులు దూడల పెంపకం లింగ నిర్ధారణ వీర్యం వల్ల ఉండే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్ ఏ వనజ మరియు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు అమిత్ షా రాజీనామా చేయాలి

### జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్.డి విజయ జ్యోతి




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు పోరుమామిళ్ల కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్, పిసిసి సభ్యులు అన్వర్ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షురాలు, బద్వేల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎన్ డి విజయ జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని, అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు మరియు కేంద్ర హోం మంత్రి అమీషా కు రాసిన లేఖను అంబేద్కర్ పాదాల వద్ద ఉంచి, నిరసన తెలుపుతూ అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 26వ తేదీ వరకు ప్రతి పల్లె నుంచి ఢిల్లీ వరకు వాడ , వాడలా నిరసన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపడతుందని, అమిత్ షా రాజీనామా చేసే వరకు ఈ పోరాటం ఆగదని, భారత రాజ్యాంగ స్థానంలో మను సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపికి ప్రజలే బుద్ధి చెప్తారని, జాతీయ నాయకుల్ని తూలనాడటం, మహిళలని తూలనాడటం, బిజెపి నాయకులకు పరిపాటిగా మారిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా అన్వర్ మాట్లాడుతూ అంబేద్కర్ పై వ్యంగ్య వ్యాఖ్యలు చేసిన అమిత్ షా రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ కార్యకర్తలు ముజాహిద్, ఫయాజ్ , రామ్మూర్తి ,శీను భాష తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: సింహాద్రిపురం మండలం కోవరంగుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొజ్జాయిపల్లెలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నీటి నిల్వలలో అబేట్ పిచికారి చేసి ప్రజలకు, మలేరియా, డెంగ్యూ వ్యాదుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ అందజేయాలని, ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించాకోవాలని, నీటి తోట్లు, నీటి డ్రమ్ములు పై మూతలు ఉంచాలని, దోమకాటు కు గురి కాకుండా దోమ తెరలు వాడాలని, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయి కాబట్టి జాగ్రత్తలు పాటించాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో హెల్త్ సూపర్ వైజార్ ఖలీల్ భాషా, ఆరోగ్య కార్యకర్త రాజేశ్వరీ ఆశా కార్యకర్త శ్రీలత పాల్గొన్నారు.

# మాజీ వార్డ్ మెంబర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధా



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని 16 వ వార్డు బెస్త వీధికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ బాబు గురువారం చనిపోయారు. ఇతను 30 సంవత్సరాల నుండి రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేవారు. మొదట కాంగ్రెస్ పార్టీలో మాజీ శాసనసభ్యులు శివరామకృష్ణ రావు ఆధ్వర్యంలో, అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి నప్పటి నుండి ప్రస్తుత ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో రాజకీయాల్లో ప్రతి కార్యక్రమంలో పాల్గొనేవారు. ఇతని ఆరోగ్య పరిస్థితి సరిగా లేక చనిపోయిన విషయం తెలుసుకున్న బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి నివాళులర్పించారు. ఆమె వెంట బద్వేల్ నియోజకవర్గ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షుడు రాజీవ్ భాష, మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, రంగా సముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, వార్డ్ నెంబర్లు మనీ, హుస్సేన్ పీరా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన పుట్టా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : కడప జిల్లా బ్రహ్మం గారిమఠం నంది పల్లె నంది పల్లె సమీపంలో పుట్టా ప్రీమియర్ లీగ్ టీ 10 మండల స్థాయి క్రికెట్ పోటీలను తెలుగుదేశం పార్టీ మండల అధ్య క్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కార్యాలయం మల్లికార్జున్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మం డల టిడిపి నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ గెలు పొందిన జట్టుకు మొదటి బహుమతిగా రూ.50 వేలు రెండవ బహుమ తి రూ.30 వేలు మూడో బహుమతి రూ.10 వేలు మైదుకూరు నియో జకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా అందించినట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలను ఆడాలని గెలుపోటములు క్రీడల్లో సహజమే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు సాంబశివా రెడ్డి, పూజా శివ యాదవ్, రేఖ కుంట శివ యాదవ్ మేకల సుధాకర్, టిడిపి నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు.

# 10 తేదీన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలో వెలసిన మధ్య రంగంగా ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి తెలిపారు. పదో తేదీ తెల్లవారుజాము నుంచి స్వామి వారి దర్శనం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. శాశ్వత రథోత్సవ ఉభయ దారులు, మహా కుంభాభిషేకం జరిపించిన మేడం వంశీయులు, దినేష్ మెడికల్ స్టోర్స్ అధినేత మేడం దినేష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవిల కళ్యాణం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని వెల్లడించారు. అలాగే భక్తుల సహకారంతో మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న తీర్థప్రసాదాలను ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం గరుడ వాహనంపై స్వామివారు పులివెందుల పురవీధులలో భక్తులకు సందర్శనమిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలన్నారు. 13వ తేదీన గోదాదేవి శ్రీ రంగనాథల కళ్యాణం సంక్రాంతి ఉత్సవాలు కూడా ఆలయంలో ఘనంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు. ఈనెల 13వ తేదీన శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయంలో శ్రీ గోదా మాత శ్రీరంగనాథ స్వాముల కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఈవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో భక్తుల మృతికి టీటీడీ బాధ్యత వహించాలి

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: బుధవారం తిరుపతిలో తొక్కిసలాట ఘటనలో చనిపోయిన వారి పవిత్ర ఆత్మకు శాంతి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి రెడ్డి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 8వ తేదీ టీటీడీ చరిత్రలో ఒక చీకటి రోజు అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకెన్లు ఇచ్చే సమయంలో జరిగిన తొక్కిసలాటలో తిరుపతి బైరాగిపట్టెడు కేంద్రం వద్ద ఆరు మంది చనిపోవడం అందులో ఐదు మంది మహిళలు కావడం బాధాకరమన్నారు. అధికారుల పోలీసుల వైఫల్యం సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు కాకుండా టిటిడి యాజమాన్యం ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తులసి రెడ్డి అన్నారు. సంతాపం ప్రకటించిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఇద్దరు ధ్రువకుమార్ రెడ్డి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, ఉత్తన్న, భద్రి వేమయ్య, లడ్డు, నాగరాజు, వెంకటేష్, మహబూబ్ బాషా, మదర్, వినయ్,సాయి, వెంకట్, తేజ, హేమంత్ తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో పండుగ వాతావరణం



వేంపల్లి, మేజర్‌న్యూస్: శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు భోగిమంటలతో ఘనంగా మూసాయి.ఈ సందర్భంగా విద్యార్థులు అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో అందరినీ అలరించారు వారి నృత్య ప్రదర్శన తల్లిదండ్రుల హృదయాలను కట్టిపడేసింది అలాగే పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఈరోజు ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు. వివిధ వర్గాల్లో పోటీలు నిర్వహించగా విజేతల సాంప్రదాయమైన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి డైరెక్టర్లు బి.చేతన్ రెడ్డి మరియు బి.చైతన్య రెడ్డిలు విజేతులను అభినందించి వారి సృజనాత్మకతకు ప్రశంసలు కురిపించారు విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో సందడి చేయగా ఉపాధ్యాయులు పండగ ప్రాముఖ్యత వివరిస్తూ ప్రసంగాలు చేశారు భోగిమంటల చుట్టూ విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి పండుగను ఆత్మీయ వాతావరణంలో జరుపుకున్నారు.

## అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలోని నారాయణ పాఠశాల నందు ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు, గెలుపొందిన జీ. మనస్విని 6 వ తరగతి, యూహిత రెడ్డి 7వ తరగతి, వి.ప్రజ్వాలా రెడ్డి 8వ తరగతి, సి. ఊర్వి 9వ తరగతి విద్యార్థులకు బహుమతులు అందజేశారు, అనంతరం చిన్నారులకు భోగి పళ్ళుపోసి ఆశీర్వదించారు ,భోగి మంటలు వేసి కోలాటాలు ఆడి, గాలిపటాలు ఎగురవేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏజీఎం కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ విశిష్టత గురురించి వివరించి ఇది మన సంస్కృతి సంప్రదాయం ప్రకారం జరుపుకునే పండుగ అని ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరిత రెడ్డి, అకాడమిక్ డీన్ భాస్కర్ . ఇ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ అంజనా దేవి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చక్రాయపేటలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి రాచారాయ స్వామి ఆలయములో ఉత్తరద్వార దర్శనం



చక్రాయపేట, మేజర్‌న్యూస్: స్థానిక వెంకటేశ్వర స్వామి రాచరాయ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా ప్రవేశ దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మోపూరి రామాంజనేయరెడ్డి మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి ఓబుల్ రెడ్డి లు ఓ ప్రకటనలో తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వేకువజామున 5 గంటల నుండి స్వామివారిని మేల్కొల్పి ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు అనంతరం భక్తులకు వైకుంఠ ద్వార సర్వదర్శనానికి అనుమతించబడునని చెప్పారు. కావున ప్రతిభక్తుడు దేవుని మీద భక్తితో మంచి హృదయంతో ఈర్ష ద్వేషాలను వదిలి మంచి మనసుతో స్వామి దర్శనం చేసుకొని వారి కృపకు పాత్రులు కావాలని కమిటీ చైర్మన్ రామాం జనేయరెడ్డి మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డిలు కోరారు. మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి వచ్చిన భక్తులకు ప్రసాదాలు. ఏర్పాటు చేశారు భక్తులందరూ పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రబీలో పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరి

**లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్**



లింగాల మేజర్‌న్యూస్:లింగాల మండలంలోని రైతు సేవ కేంద్రం లో రైతు సేవ కేంద్ర సిబ్బందితో మండల వ్యవసాయ అధికారి రమేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రబీ పంట కాలంలో సాగు చేసిన పంటలను మాత్రమే పంట నమోదు చేయాలనీ అలాగే పంట నమోదు జాబితాను రైతు సేవ కేంద్రం వారిగా సోషల్ ఆడిట్ నిర్వహించలని, పంట నమోదు జాబితాలో ఎటువంటి తప్పిదాలు చేసిన సంభంధిత సిబ్బంది పైన చేర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు తోటి ఈ కేవైసీ వేపించుకోవాలని సిబ్బందికి సూచించారు.అంతేకాకుండా పీఎం కిసాన్ ఫీజికల్ వెరిఫికేషన్ కూడా కంప్లీట్ చేయాలనీ ఆయన తెలియచేసారు. అలాగే వ్యవసాయ సాఖలో అమలు చేస్తున్నా ప్రతి పథకం రైతులకు చేరు వేయ దంలో ముందు ఉండాలని రైతు సేవ కేంద్ర సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సేవ కేంద్ర సిబ్బంది. విక్టోరియా రాణి, హరి శిల్ప, హరిత, మౌనిక, ప్రసన్న,హుస్సేన్, పవన్ కళ్యాణ్, జగదీశ్వర్ రెడ్డి, గోపి, పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీక: ఎంఈఓ



జమ్మలమడుగు,మేజర్‌న్యూస్ :ప్రస్తుతం చదువు అన్న పోటీ ప్రపంచంలో క్రీడలు చాలా ముఖ్యమని అవి మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయనీ ప్రముఖులు తెలిపారు. తెలిపారు.సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పట్టణంలో నెహ్రూ యువ కేంద్రం సారథ్యంలో,సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్,యువ బ్లడ్ డోనార్స్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పతంగి రామన్న ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది చింతకుంట సురేంద్ర మరియు ప్రసాదు తెలిపారు.అనంతరం గెలుపొందిన విద్యార్థుల టీంకు ( దేవగుడి జడ్పీ హైస్కూల్ )విన్నర్ కు బహుమతి 5000,( పి ఆర్ హై స్కూల్) రన్నర్స్ కు 3000 ప్రైజ్ మనీ,మెడల్స్, తృతీయ స్థానం సాధించిన( విశ్వ జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ) జట్టుకు మెమొంటో ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మండల విద్యాశాఖ అధికారి రమణారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ప్రస్తుత ప్రపంచంలో చదువు అనే పోటీ తత్వం పెరిగి పిల్లలు,విద్యార్థులకు మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారు.చదువుతో పాటు ఆటలు కూడా విద్యార్థులకు చాలా ముఖ్యం అన్నారు.ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి సురేంద్ర చారిటబుల్ ట్రస్టు సురేంద్రకు మరియు యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ ప్రసాద్ మీరు ఇరువురికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడికి గురి కాకుండా శరీర దృఢత వానికి కూడా చాలా ఉపయోగం అన్నారు.పోటీ ప్రపంచంలో మంచి చదువులు చదివి చదివిన స్కూల్స్‌కు, తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరుతున్నాం అన్నారు.ప్రపంచంలో ఎక్కడా లేని యువ శక్తి ఒక్క మన దేశంలోనే ఉన్నది అన్నారు.మిగత ఆటలలో కూడా మంచి ఆటలు ఆడి జిల్లా స్థాయిలో,రాష్ట్ర స్థాయిలో మంచి స్థానాలు సాధించాలి అన్నారు. కార్యక్రమంలో పీఈటీలు మురళి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## బ్రైట్ మైండ్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని బ్రైట్ మైండ్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి భోగి మంటలు విద్యార్థిని విద్యార్థులతో గాలిపటాలు ఎగరవేయడం, ముగ్గుల పోటీలు పిల్లలకు భోగి స్నానాలు , కోలాటం , నృత్యాలు , పాటలు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించినట్లు బ్రైట్ మైండ్ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయ బృందం, స్కూల్ ప్రిన్సిపల్ ఆది నారాయణ తెలిపారు. అలాగే సంక్రాంతి పండుగ గురించి విశేషాలను విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలిపారు.

## టీటీడీ చైర్మన్ రాజీనామా చేయాలి

**పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి**



చెన్నూరు, మేజర్‌న్యూస్ : తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఏడుగురు మృతిచెందడం పట్ల స్టేట్ పీసీసీ మెంబర్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో ఉత్తర ద్వార దర్శనానికి తిరుపతిలో టైం స్లాట్ టోకెన్లు ఇచ్చు కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో భక్తులు మృతి చెందిన ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్ బి.అర్.నాయుడు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఉత్తర ద్వార దర్శనానికి లక్షలాదిమంది భక్తులు వస్తారని తెలిసి కూడా అధికారులు తగిన ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు.భక్తులకు తగిన ఏర్పాట్లు చేయడంలో టీటీడీ అధికారులు విఫలం అయ్యారని ఆయన ఆరోపించారు.ఏర్పాటల్లో అలసత్వం వహించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ దుర్ఘటనకు ప్రభుత్వం కూడా బాధ్యత వహించి మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు.అంతేకాకుండా తొక్కిసలాటలో గాయాలపాలై వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారికి వెంటనే పరిహారం అందించాలన్నారు. వైకుంఠ ద్వార దర్శనాలు జరిగే రోజులన్నీ మరింత అప్రమత్తంగా ఉండి ఏర్పాట్లు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలి

**కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య డిమాండ్**



కడప సిటీ, మేజర్‌న్యూస్ : కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్లో రాజ్యాంగ శిల్పి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన సిగ్గుమాలిన వ్యాఖ్యలపై యావత్ భారతదేశం రగిలిపోతున్న తరుణంలో, ప్రాంతాలకు అతీతంగా ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్న క్షణంలో కాంగ్రెస్ ప్రజా పక్షాన నిలుస్తూ ఎట్టి పరిస్థితుల్లో అమితా క్షమాపణ చెప్పాలని, రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కడప నగరంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి తక్షణమే రాజీనామా చేయాలని అంబేద్కర్ పాదాల వద్ద రాజీనామా లేఖను బండి జకరయ్య సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నరసింహులు, అబ్దుల్ సత్తార్, మల్లెం విజయభాస్కర్, సంజయ్ కాంత, కుళ్లాయప్ప, సునీల్, శ్యామలమ్మ, నాగరత్నగౌడ్, ఏకాదశి భువన్ రెడ్డి, సిరాజుద్దీన్, హరిప్రసాద్, దస్తగిరి పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దాం : టిడిపి శ్రేణులకు చమర్తి పిలుపు

### కలిసికట్టుగా పార్టీ ప్రతిష్టకు పని చేద్దాం - కార్యకర్తలకు అండగా ఉంటానంటూ చమర్తి భరోసా




రాజంపేట, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల అభివృద్దే తన లక్ష్యమని, ప్రతి కార్యకర్తకి అండగా ఉంటానని భరోసానిస్తూ గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులకు, కార్యకర్తలకు తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు దిశా నిర్దేశం చేశారు. గురువారం పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు ఆధ్వర్యంలో మేకవారి పల్లె గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీ సభ్యత్వం నమోదులో రాష్ట్రంలోని అగ్రస్థానంలో నిలిచా మని,కలిసికట్టుగా పార్టీ ప్రతిష్టతకు కృషి చేద్దామని ఈ సందర్భంగా టిడిపి శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు,పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగన పరుశురాం నాయుడు,గ్రామ నాయకులు గంజి ఆంజనేయులు,మేకా వెంకటసుబ్బయ్య,మేకా సుబ్బ య్య,కవటాల శ్రీహరి, సుబ్రహ్మణ్యం, హరి, వెంకటేష్, చిన్న, చంద్ర బాబు, ఆదినారాయణ, అభిషేక్, నరేంద్ర, రెడ్డయ్య రవిశంకర్, రామచంద్ర, మేక కృష్ణయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సరస్వతి విద్యా మందిరంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



పులివెందుల రూరల్, మేజర్ న్యూస్: పులివెందులలోని పార్నపల్లి రోడ్డు నందు ఉన్న శ్రీ సరస్వతీ విద్యామందిరం పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా జరి గాయి. ఈ సంబరాలను పాఠశాల కమిటీ సభ్యులు డి రామచంద్ర రెడ్డి, వెంకట్రామిరెడ్డి రత్నమయ్య, పాఠశాల అకడమిక్ ఇన్చార్జర్ దస్తగిరి పాల్గొన్నారు. చిన్నపిల్లలు హరిదాసు, రైతన్న వేషంలో చూడ ముచ్చటగా పాల్గొన్నారు. పెద్ద పిల్లలతో రంగవల్లి ముగ్గులు కార్యక్రమం నిర్వహించారు. భోగి మంటలు వేయించడం గాలిపటాలు ఎగుర వేయడం జరిగింది .అలాగే నర్సరీ పిల్లలకి(మూడు సంవత్సరాల పిల్లలకి) భోగి పండ్లు వేశారు . ఈ సంక్రాంతి పండుగ విశిష్టత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పిల్లలని చక్కటి అలంకరణ చేసి పంపించి నందుకు పోషకులకి యాజమాన్యం, కమిటీ తరుపు నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.వి రాజ్యలక్ష్మి అన్నారు.

# కనుల పండుగగా ముందస్తుగా సంక్రాంతి వేడుకలు..!





బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణంలోనిజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటిం చడంతో పాఠశాల చివరి రోజు కావడంతో పాఠశాల విధులు నిర్వ హిస్తున్న ఉపాధ్యాయులు సిబ్బందితో ప్రణాళిక బద్దంగా సంక్రాంతి ఉత్సవాలను పల్లె వాతావరణం తలపించే విధంగా విద్యార్థులచే రంగ వల్లికలు అదేవిధంగా భోగి మంటలు ఏర్పాటు చేసి విద్యార్థినుల చేత కోలాటం నిర్వహించి వారిని ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య ఉత్సవాలను నిర్వహించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఆట పాటలతో పాటు నృత్యాలు చేస్తూ వారిని ఆనందపరిచారు. విద్యార్థినీ విద్యార్థులు పంచకట్టుతో అదేవిధంగా విద్యార్థినులు లంగా వోనిలతో మంచి వేషాధరానతో ఉత్సవాలలో పాల్గొన్నారు. విద్యార్థులచే రంగు రంగుల ముగ్గుల పోటీలు నిర్వహించి వాటి మధ్యలో వివిధ రకాల పూలతో అలంకరించి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపా ధ్యాయులు గాజులపల్లె వెంకటసుబ్బారెడ్డి, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ సానె రమేష్ రాజా ప్రారంభించగా పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ముందుండి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. మొదట భోగి మంటలు, కోలాటాలు, పతంగులు ఎగురవేయడం, రంగవల్లుల పోటీలు, సంక్రాంతి పాటలు మొదలగు కార్యక్ర మాలతో అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉత్సవాల్లో పాల్గొన్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అందరూ మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు నిర్వహించారు. సంక్రాంతి వేడుకలు ఎలా నిర్వహిస్తారు విద్యార్థులకు అదేవిధంగా ఉపాధ్యాయులు సాయంత్రం వేళ వడలు, నాన్ వెజ్ కర్రీస్‌తో సంక్రాంతి మూడు రోజుల మిశ్రమ కార్యక్రమాలు, వంటకా లతో తీరికలేకుండా ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్య క్రమాన్ని మండల అభివృద్ధి అధికారి దుంపల మల్లీశ్వరి, మండల విద్యాశాఖ అధికారి ప్రమీలలు సందర్శించి వారి ఆనందాన్ని తెలియజే శారు. తదుపరి రంగవల్లుల పోటీలలో గెలుపొందిన మరియు పతం గుల ఎగరవేయటలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ చింతల నాగేశ్వరావు, అను పూర్ మహబూబ్ బాషా, నగిలి బాలయ్య, నల్లబోతుల కొండయ్య పర్యవేక్షించారు.

# అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని ఖాజీపేట మండలంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం రోజున అమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు, చిత్రలేఖనం, పండగలు సాంప్రదాయాలు అనే అంశంపై వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖాజీపేట మండల విద్యాశాఖ అధికారి నాగ స్వర్ణలత మండల విద్యాశాఖ అధికారి-2 సత్య నాగ రాజు, ఖాజీపేట మండల శాఖా గ్రంథాలయ అధికారి హరికృష్ణ లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా బహుమతులతో పాటు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కలిగి పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాగ్దాడం శివశంకర్ పాఠశాల ఉపాధ్యాయులు ఉమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసీ కెనాల్ అభివృద్ధికి కృషి చేస్తా

### కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి



చాపాడు,మేజర్‌న్యూస్ : కేసీ కెనాల్, రాజోలు ఆనకట్ట ఎత్తును పెంచేందుకు కృషి చేస్తానని కేసీ కేనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి పేర్కొన్నారు. కేసీ కెనాల్ చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తాం అన్నారు. మైదుకూరు కేసీ కెనాల్ బంగ్లా వద్ద జరిగిన సమావేశంలో కేసీ కెనాల్ ఆయకట్టు కింద రైతులకు మార్చి నెలాఖరు వరకు ఆరుతడి పంటలకు నీరు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ద్వార్షల గురువిరెడ్డి మాట్లాడుతూ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ రాజోలు ఆనకట్ట ఎత్తు పెంచాలని శాసనసభలో సైతం ప్రభుత్వాన్ని అడిగారన్నారు. అదేవిధంగా కేసీ కెనాల్ అభివృద్ధికి పుట్ట సుధాకర్ యాదవ్, వరదరాజుల రెడ్డి కడప జిల్లా ఎమ్మెల్యేలు సంకల్ప దీక్షతో ఉన్నారన్నారు. కడప జిల్లాలో లాస్కర్ల సమస్యను, కర్నూలు జిల్లాలో ఉన్న లస్కర్లతో పూర్తి చేస్తామన్నారు. కేసీ కెనాల్ బంగ్లాలను ఆధునికరిస్తామన్నారు. కేసీ కెనాల్ అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులను తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీలు రాంపుల్లారెడ్డి, రెడ్యం రవీంద్రారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కేసి కెనాల్ డిఈ పుల్లయ్య, చాపాడు బీజేపీ మండల అధ్యక్షులు యల్. గోపాల్ రెడ్డి పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# తిప్పన నరేష్ నాయుడు క్రికెట్ ట్రోఫీ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని తెలుగు గంగ కాలనీ గ్రౌండ్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సాంబశివారెడ్డి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి ఐక్యమత్యంతో ఆడుకోవాలని ఆయన సూచించారు. గెలిచినా ఓడిన అందరూ కలిసిమెలసి ఉండాలని కోరారు. అలాగే తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా బొమ్మ బొరుస ట్రైలర్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిని సన్మానించారు.ఈ క్రికెట్ టోర్నమెంటును కొత్తూరు గ్రామానికి చెందిన తిప్పన సురేష్ నాయుడు ఆధ్వర్యంలో తన తమ్ముని నరేష్ జ్ఞాపకార్థం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ చాపాటి సురేష్ పసుపులేటి వెంకటసుబ్బయ్య, సిద్దేశ్వర్ నాయుడు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు లింగాలదిన్నె పెంచల్ రెడ్డి, నాగయ్య యాదవ్, ఎ.ఎస్సార్, మస్తాన్ తదితరులు ఉన్నారు.

# ఆహార విజ్ఞాన శాస్త్ర - సాంకేతిక కళాశాలలో జాతీయ సేవా పథకం కార్యక్రమం



పులివెందుల రురల్, మేజర్‌న్యూస్: పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం" లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 04 జనవరి నుండి 10 జనవరి వరకు పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. ఆరవ రోజు గురువారం అనగా 09 జనవరిన గ్రామంలో "ఆహార ఉత్పత్తులలో కల్తీని కనుగొనే ప్రదర్శన" నిర్వహించారు అనంతరం "వ్యయసాయ మరియు ఉద్యాన శాఖాధికారులతో రైతులు చర్చా కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీమతి నాగలక్ష్మి, ఉద్యాన అధికారి శ్రీ రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆహార ఉత్పత్తులలో కల్తీని కనుగొనే ప్రదర్శనలో నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొని పాలు, చెక్కెర, ఉప్పు, పసుపు పొడి, కారం పొడి, నెయ్యి, పచ్చి బఠాణి, కంది పప్పు, మినప పప్పు, మిరియాలు, తేనె, మొదలగు ఆహార పదార్థాలు కల్తీని సులభమైన పద్దతిలో ఎలా కనుగోవాలో కొందరు గ్రామస్థులకు ప్రదర్శన చేసి చూపారు. అనంతరం రైతులు అడిగిన ప్రశ్నలకు వ్యయసాయ మరియు ఉద్యాన శాఖాధికారులు పరిష్కారాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ మరియు డాక్టర్ నివేదిత, అధ్యాపకులు శ్రీమతి అరుణ, డాక్టర్ సాయి శ్రీనివాస్, కె.సుబ్బారెడ్డి, ఎన్.వి. సుబ్బారెడ్డి, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ కార్పొరేషన్ పథకాలను పునరుద్ధరించండి



వేంపల్లె, మేజర్‌న్యూస్: గతంలో తెలుగుదేశం పార్టీ 2014 సంవత్సరంలో అధికారం లోకి వచ్చిన తర్వాత ఏర్పాటుచేసిన బ్రాహ్మణ కార్పొరేషన్ ఎన్నో పథకాల ద్వారా బ్రాహ్మణులకు లబ్ధి కలగజేసిందని అవే పథకాలను తిరిగి పునరుద్ధరించాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ ప్రచార అధ్యక్షుడు సూగూరు రఘునాథరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాదరావు ఒక ప్రకటనలో ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. గత ఐదు సంవత్సరాలుగా కార్పొరేషన్ నిర్వీర్యమైపోయిందని అందువలన బ్రాహ్మణులకు ఎటువంటి లబ్ధి కలగలేదని వారు పేర్కొన్నారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్రాహ్మణ కార్పొరేషన్‌కు 270 కోట్ల రూపాయలు కేటాయించడం హర్షనీయమని అయితే ఆ నిధులకు తగ్గట్టుగా పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతానికి బిసి కార్పొరేషన్ ద్వారా యూనిట్లు కేటాయించడం హర్షనేయమని అయితే యూనిట్ల సంఖ్య తక్కువ ఉండడంతో బ్రాహ్మణులకు న్యాయం జరగదేమో అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణ క్రెడిట్ కోఆపరేటుసొసైటీని కూడా ప్రక్షాళన చేసి నూతన పాలకమండలి నియమించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బ్రాహ్మణులకు పార్టీలో రాజకీయ ప్రాధాన్యం కల్పించడానికి తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సెల్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనివలన రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో మండల స్థాయిలో బ్రాహ్మణులకు అవకాశం కలుగుతుందని రాజకీయంగా కూడా ఎదగగలరని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర కమిటీలో గాని జిల్లా కమిటీలో గాని ఆశించిన స్థాయిలో బ్రాహ్మణులకు ప్రాధాన్యం లేదని అందువలన పార్టీలో బ్రాహ్మణులకు జిల్లా స్థాయిలో గుర్తింపు లేదని పేర్కొన్నారు బ్రాహ్మణ సేల్ ఏర్పాటు ద్వారా గ్రామాలలో కూడా పార్టీ బలోపేతం కాగలరని పార్టీ పట్ల విశ్వాసం గల వారిని పదవుల్లో నియమించి పార్టీ పటిష్టతకు బ్రాహ్మణుల పాత్ర కూడా ఉండేటట్లు చూడాలని కోరారు.

# గణిత అధ్యాపకునికి డాక్టరేట్



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పనిచేస్తున్న గణిత శాస్త్ర అధ్యాపకునికి యోగి వేమన విశ్వవిద్యాలయం పి.హెచ్.డి ప్రదానం చేసినది. ఆయన గణిత శాస్త్రంలో "తీరిటీకల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ది క్యారెక్టస్టిక్స్ ఆఫ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ ఆన్ వేరియస్ నాన్ఫ్లుయిడ్స్ ఓవర్ ఏ స్ఫియర్ బై యూసింగ్ స్టాటిష్టికల్ టూల్స్" అనే అంశం పై డాక్టర్ ఎస్. సునీత అసోసియేటివ్ ప్రొఫసర్ యోగి వేమన విశ్వావిద్యాలయం వారి పర్యవేక్షణ లో చేశారు. దీనిని పురస్కరించుకొని జనవరి 09న కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సి.ఆర్.దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో కాలేజీ వై యస్ ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. సి సంజీవ రెడ్డి. డాక్టర్ యల్. భూషణం కుమార్ మరియు అధ్యాపకులు. అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

# టీటీడీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలి!!

**తొక్కిసలాట.. ఎవరి పాపం - ఎవరికి శాపం..!? - స్వామివారి భక్తుల మరణం బాధాకరం..**
**వారి కుటుంబ సభ్యులకు టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలి.. - తిరుమలలో ఏర్పాట్లులో లోపాలు లేకుండా చూడాలి**
**రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి డిమాండ్**



పులివెందుల, మేజర్‌న్యూస్ : తిరుమల స్వామి వారి వైకుంఠ ద్వారా దర్శనం కోసం వచ్చిన భక్తుల తోపులాట, తొక్కిసలాట కారణంగా ఆరుగురు మరణించడం అత్యంత బాధాకరమైన విషయమని, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి పేర్కొన్నారు.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. స్వామి వారి దర్శనం కోసం లక్షలాదిగా భక్తులు వస్తారని ముందుగానే అంచనా ఉన్నప్పటికీ.. టీటీడీ పాలకమండలి, అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, ఇది తగదని పేర్కొన్నారు.. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు. అధికార పార్టీ పెద్దలు, ప్రజా ప్రతినిధుల సేవలో తరిస్తూ, సామాన్య భక్తుల మరణాలకు పరోక్షంగా కారణమైన టీటీడీ పాలకమండలి మొత్తం రద్దు చేయాలని.., చైర్మన్ వెంటనే తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "టీటీడీ అధికారులు కానీ, పాలకమండలి కానీ.. ఉత్తుత్తి ప్రచారానికి ఇస్తున్నంత సమయం ఏర్పాట్ల కోసం ఇవ్వలేదు అనిపిస్తుంది. టోకెన్లు జారీ కేంద్రాలు సమాచారం సరిగా లేదు, లక్షలాది భక్తులకు తగిన ఏర్పాట్లు లేవు, భక్తుల భద్రత విషయంలో ఏమరుపాటు తగదు. ఇంకా దర్శనాలు ఆరంభం కాకుండానే ఈ ఘటన జరగడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు టీటీడీ తరపున ఆదుకోవాలి.. వీలైతే వారి కుటుంబ సభ్యులకు కోటి రూపాయలు నష్టపరిహారం, టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలి.. అలాగే రాను న్న రోజుల్లో ఏ ఒక్క ప్రాణము పోకుండా చూసుకో వాల్సిన బాధ్యత మొత్తం టీటీడీ పాలకమండలి, ప్రభు త్వంపై ఉంది.. దీనిలో ఏమాత్రం అలసత్వం తగదు.. వైకుంఠ ద్వారా దర్శనాలు జరిగినన్ని రోజులు మరింత అప్రమత్తంగా ఉంటూ.. వీఐపి తాకిడి, సేవ తగ్గించి, సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తారని ఆశిస్తున్నాను" అని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి ప్రకటన జారీ చేశారు...!

# కోవరంగుట్టపల్లిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



సింహాద్రిపురం మేజర్‌న్యూస్: తెలుగువారి ఇంట పాడి పంటలు వెల్లివిరిసే సందర్భంగా సకుటుంబ సపరివారంగా బంధు మిత్రులతో స్నేహితులతో కలిసి సంబరంగా జరుపుకునే తొలి పండగ "సంక్రాంతి" ఈ పండుగ ప్రాశస్త్యాన్ని, సంస్కృతీ సాంప్రదాయాలను మన చిన్నారులకు పాఠశాల స్థాయి నుండే తెలియజేసే విధంగా, సింహాద్రిపురం మండలం కోవరంగుట్టపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు "సంక్రాంతి సంబరాలను" ప్రధానోపాధ్యాయులు ఎన్. రామసుబ్బారెడ్డి పర్యవేక్షణ లో ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర సౌజన్యంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రాంగణం అంతా విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా వివిధ రంగవల్లులతో, గొబ్బె మ్మలతో మామిడి తోరణంలతో, అందంగా అలంకరించడం జరిగింది తరువాత ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులు గా సింహాద్రిపురం మండల విద్యాశాఖదికారి -2 శ్రీమతి వి. శారదదేవి సంక్రాంతి పండగ సంబరాలను టెంకాయలు కొట్టి పూజలు ప్రారంభించి న తర్వాత ఎం ఈ ఓ ,ఉపాధ్యాయులు కలిసి చిన్నారులందరికి రేగుపండ్లు, పూలు, చిల్లర కలిపి వారి తలమీద పోసి ఆశీస్సులు అందించిన తర్వాత చిన్నారులచేత ముగ్గులమీద పెట్టిన గోబ్బేమ్మల చుట్టూ సంక్రాంతి పాటలకు డాన్స్ వేయడం జరిగింది. తరువాత గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. తర్వాత పోటీలలో గెలుపొందిన విజేత లకు బహుమతుల ప్రధానం శ్రీమతి శారదదేవి మేడం ద్వారా ఇవ్వడం జరిగింది. తరువాత తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సహాపంక్తి భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎం ఈ ఓ శారదదేవి, ప్రధానోపాధ్యాయులు ఎన్ రామసుబ్బారెడ్డి, అంగడి నాగేంద్ర, లక్ష్మీగౌరీ, ప్రశాంతి, అంజలి, మారుతీ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జి. రాజేశ్వరరెడ్డి , విద్యాకమిటీ చైర్మన్ పి శివకుమార్,సి ఆర్ పి సురేంద్రనాథ్ రెడ్డి, అంగన్ వాడి కార్యకర్తలు సుబ్బలక్ష్మి, మమత తదితరులు పాల్గొన్నారు

# శ్లోక స్కూల్లో కన్నుల పండుగగా సంక్రాంతి సంబరాలు





వేంపల్లి మేజర్ న్యూస్: శ్లోక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల అందమైన నృత్య ప్రదర్శనలు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి పతంగుల ఆట పిల్లల ఉత్సాహాన్ని మరింత పెంచింది రంగవల్లులు మహిళల సృజనాత్మకతను చూపించాయి భోగిమంట పిల్లలకు సాంప్రదాయ విలువలను గుర్తు చేసింది. ఈ సందడిలో తల్లిదండ్రుల హాజరు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది వారు పిల్లల ప్రతిభను చూసి ఎంతో గర్వంతో ఆనందించారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని గుర్తుచేస్తూ సంప్రదాయాలు సంస్కృతి పట్ల ప్రేమ పెంపొందించుకోవాలని సందేశాన్ని అందించారు సంక్రాంతి పండుగ అందరికి సంతోషాలు ఆనందాలు నింపాలని కోరుకుంటూ పాఠశాల కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం విజయవంతం చేయడంలో సహకరించిన అధ్యాపకులకు కరస్పాండెంట్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో హెడ్మాస్టర్ వీరారెడ్డి ప్రిన్సిపల్ రమేష్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు

# మైనారిటీ,దూదేకుల నిరుద్యోగులు సీడప్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

## టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్




చెన్నూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మైనారిటీలకు సీడ్ అప్ ద్వారా శిక్షణ కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తోందని వాటికీ మైనారిటీ, దూదేకుల నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్బంగా మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగ సమస్యతో, పేదరికంలో ఉన్న కారణముగా మైనారిటీ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశలు కల్పించి వారి కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చెందే విదంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు.మైనారిటీ యువతీ యువకులు సీడప్ ద్వారా దరఖాస్తు చేసుకొని రాష్ట్రంలోని ఆయా జిల్లాలోని ఈడి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయానికి దరఖాస్తూ పంపాలని వారి శిక్షణ పూర్తి అయిన తరువాత, అర్హత కల్గిన వారికి బహుళ జాతీయ కంపెనీలలో ఉద్యోగ అవకాశం ఉంటుందన్నారు. నూర్‌భాష్ దూదేకుల, ముస్లిమ్స్ కార్పొరేషన్ ద్వారా దూదేకుల యువతీ యువకులు దరఖాస్తు చేసుకొని అభివృద్ధి ఉద్యోగాలు పొందాలన్నారు.మరింత సమాచారం కోసం కార్పొరేషన్ ఎం.డి. గౌస్‌పీర్‌ని సంప్రదించాలని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన తరువాత మైనారిటీలు,వివిధ మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడానికి వీలుంటుంది తెలిపారు.ట్రైనింగ్ అయిపోయి మిగిలి ఉన్న యువతకు స్వయం ఉపాధి క్రింద మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా,బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఉపాధి అవకాశాలను ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని తెలిపారు.

# శ్రీ విద్యాధరి విద్యాసంస్థలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సరంలో తెలుగువారి తొలి పండుగ, పాడిపంటలు ఇంట వెల్లివిరిసే సందర్భంగా, సకుటుంబ సపరివార సమేతంగా, బంధుమిత్రులతో, స్నేహితులతో కలసి సంబరంగా జరుపుకొనే సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకలు పులివెందుల పట్టణంలోని శ్రీ విద్యాధరీ పాఠశాలలో బుధవారం జనవరి 8వ తేదీన ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పండుగ యొక్క ప్రాశస్త్యాన్ని, సంస్కృతీ సాంప్రదాయాలను, నేటి తరం చిన్నారులకు పాఠశాల స్థాయినుండే తెలపాలనే మంచి ఉద్దేశ్యంతో ఈ ముందస్తు ఉత్సవాలను ఎంతో సంబరంగా, ఆడంబరగా నిర్వహించడం జరిగిందని పాఠశాల సీ.ఈ.ఓ. డి.భానుప్రకాశ్, కరెస్పాండంట్ పి. నాగరాజు తెలియజేసారు. ఈ ముందస్తు పండుగ ఉత్సవాలలో భాగంగా, పేడతో ప్రాంగణాన్ని అలికి అందమైన రంగు రంగుల ముగ్గులతో, గాలిపటాలతో, పచ్చటి మావిడాకులు, బంతిపూల తోరణాలతో, పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించి, గ్రామీణ వాతావరణాన్ని తలపించే సెట్టింగులను వేసి, భోగిమంటలు వెలిగించి వాటిచుట్టూ సంప్రదాయ నృత్యాలు చేయడం, భోగిపళ్ల తో చిన్నపిల్లలకు తలంటు పోయడం, కుండలో పాలు పొంగించి, బియ్యం, బెల్లం వేసి పొంగలి చేయడం, హరిదాసుల, సోదెమ్మల వేషాలు, వంటి సాంప్రదాయ బద్ధమైన అనేక కార్యక్రమాల నిర్వా హణతోపాటు, అనేక సంక్రాంతి పాటలకు విద్యార్థినీవిద్యార్థుల నృత్య ప్రదర్శనలు అన్నీ కను లవిందుగా సాగాయి.ఈ కార్యక్రమాలన్నింటిలో విద్యార్థులు, ఉపాధ్యా యులు, పాఠశాల యాజ మాన్యం అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్య క్రమాన్ని విజయ వంతం చేశారని ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ తెలిపారు.

# ఈ సంక్రాంతికి మూడు ముచ్చటైన కార్యక్రమాలతో మీ జీ తెలుగు

కడప, మేజర్‌న్యూస్ : తెలుగు పండుగలు, ప్రత్యేక సందర్భాలను వినోదభరిత కార్యక్రమాలతో మరింత ప్రత్యేకంగా మార్చే జీ తెలుగు ఈ సంక్రాంతికి మూడు ముచ్చటైన కార్యక్రామాలతో వినోదం పంచేందుకు సిద్ధమైంది. నూతన సంవత్సరాన్ని ప్రత్యేక కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించిన జీ తెలుగు తాజాగా కాకినాడలో విక్టరీ వెంకటేష్ అతిథిగా సంక్రాంతి సంబరాలను 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' ఈవెంట్తో వైభవంగా నిర్వహించింది. అభిమానుల కోలాహలంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని ఈ జనవరి 11, శనివారం సాయంత్రం 6 గంటలకు, పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా జనవరి 12, ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, సంక్రాంతి సంబరాలు ఫైర్ విఎస్ వైల్డ్ ఫైర్ ప్రత్యేక కార్యక్రమం జనవరి 13, సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుంది మీ జీ తెలుగు! కాకినాడ వేదికగా జరిగిన 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' కార్యక్రమంలో జీ తెలుగు తారలతో పాటు 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా నుంచి విక్టరీ వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్లు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి, సీనియర్ నటులు రాజేంద్రప్రసాద్, గౌతమి, శ్రీలక్ష్మి, శివపార్వతి, కమెడియన్ శ్రీనివాస్ రెడ్డి, నిర్మాత శిరీష్ పాల్గొని అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. యాంకర్ రవి, అషురెడ్డి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన అద్భుతమైన ప్రదర్శనలు, సరదా సంభాషణలతో సందడిగా సాగింది. ఈ కార్యక్రమాలను జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూడండి!.

# నేడు బండలాగుడు పోటీలు



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండల పరిధిలోని ఓలిమెళ్ళ గ్రామంలో నేడు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉలిమెళ్ళ గ్రామ ప్రజలు ఒక ప్రకటనలో తెలిపారు ముక్కోటి ఏకాదశి మహెూత్సవం సందర్భంగా పులిమెల్ల గ్రామ సమీపంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు బండ లాగుడు పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. బండలాగుడు పోటీలలో గెలుపొందిన మొదటి విజేతకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50 వేల రూపాయలు అందజేశారు రెండో బహుమతిని నాలుగో బహుమతి తొండూరు మండలం గోటూరు కు చెందిన బాలగంగి రెడ్డి 20 వేల రూపాయలు అందజేయనున్నారు. ఐదో బహుమతిని నరసింహారెడ్డిలు అందజేయనున్నారు ఆరో బహుమతి రాచమల్లు మహేశ్వర్ రెడ్డి 6000 రూపాయలను అందజేయనున్నారు. సాయంత్రం 6 గంటలకు బూచిపల్లి సీతారామ కోలాట బృందంచే కోలాటం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఉదయం 9 గంటల నుంచి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# తిరుపతి తొక్కిసలాటలో జరిగిన సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి భద్యులపై చర్యలు తీసుకోవాలి: డివైఎఫ్ఐ డిమాండ్



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో టీటీడీ దేవస్థానం,ప్రభుత్వం వైఫల్యం పూర్తిగా స్పష్టం అవుతుందని జరిగిన సంఘటన పై సమగ్ర దర్యాప్తు జరిపి భద్యుల పై చర్యలు తీసుకోవాలని జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో తొక్కిసలాట ఘటన జరిగిందని అన్నారు.భద్రతా లోపం స్పష్టంగా కనపడుతున్నది అన్నారు. తొక్కిసలాటలో మరణించిన కుటుంబాలకు డివైఫ్ఐ గా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు.మరణించిన కుటుంబాలకు టీటీడీ 25 లక్షల రూపాయలు చెల్లించి చేతులుదులుపుకోవడం సరైనది కాదని మరణించిన ప్రతి కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించి మరణించిన కుటుంబంలో ఒక్కరికీ టీటీడీ లో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.మొత్తం రాష్ట్రంలో సిబ్బంది ప్రధాని పర్యటనలో విశాఖకు తరలించిన నేపథ్యంలో తిరుపతిలో భద్రత సిబ్బంది లోపం ఏర్పడిందని పోలీసు శాఖలో కూడా ఖాళీలు భర్తీలో ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని అన్నారు.వెంటనే ఎస్సై కానిస్టేబుల్ పోస్టులు భర్తీచేసి ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా జరిగిన సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

# మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి



పులివెందుల మేజర్‌న్యూస్ : తిరుమల వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల విడుదల నేపథ్యంలో తిరుపతిలోని విష్ణు నివాసం దగ్గర జరిగిన తొక్కిసలాటలో భక్తులు మృతి చెందడం మమ్మల్ని తీవ్ర మనోవేదనకు గురిచేసింది.టీటీడీ విజిలెన్స్, పోలీసుల వైఫల్యం పై విచారణ చేయాలి. మృతుల కుటుంబాలకు టీటీడీ లో శాశ్వత ఉద్యోగం కల్పించాలి. గాయపడిన వారికి మెరుగైన వైద్యం కల్పించి, ఆర్థిక సహాయం చేయాలి. ఇటువంటి అవాంచనీయ ఘటనలకు తావీయకుండా టిటిడి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి. మృతి చెందిన భక్తుల కుటుంబాలకు ప్రభుత్వం, టీటీడీ అండగా ఉండాలి.ప్రజాసంకల్ప వేదిక రాష్ట్రకమిటీ అవినీతి నిరోదక విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌లి షేక్.ఖాజామోదిన్ తెలిపారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ మెంబర్ డా" కళ్యాణ్ చక్రవర్తి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని లిటిల్ ఏంజిల్స్ హై స్కూల్ నందు గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలను కరస్పాండెంట్ రంగాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఆప్కాస్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొని, అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయాలు సంస్కృతులు గురించి వివరిస్తూ సంక్రాంతి పర్వదినం గురించి భోగి, సంక్రాంతి, కనుమ రోజుల విశిష్టతను తెలియజేస్తూ, సూర్యుడు మకర రాశి ప్రవేశంతో ఉత్తరాయన పుణ్యకాలం సంక్రాంతి పండుగ తో ప్రారంభమవుతుందని తెలిపారు. తద్వారా వాతావరణంలో కలిగే మార్పులను, దాని వల్ల కలిగే అనుకూల మరియు ప్రతికూల పరిస్థితులను విద్యార్థులకు వివరిస్తూ , వచ్చే వేసవిలో ఆరోగ్యం పట్ల ఎలా శ్రద్ధ చూపాలో వివరిస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి చదువుతోపాటు మంచి ఆరోగ్యం కూడా అవసరం అన్నారు. రోజులో కాస్త సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని, పెద్దవారిపట్ల వినయంగా ప్రవర్తించాలని, మనం ప్రకృతికి ఏమిస్తే ప్రకృతి కూడా మనకి మంచి ఫలితాన్ని ఇస్తుంది అన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి తన పుట్టినరోజు నాడు తప్పనిసరిగా ఒక మొక్కనైనా నాటాలని అందువల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలలో పాల్గొన్నటువంటి విద్యార్థినులకు మరియు ఆటల పోటీలలో పాల్గొన్నటువంటి విద్యార్థులందరికీ బహుమతి ప్రధానం చేశారు.

# పి ఆర్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని ముద్ద నూరు రోడ్‌లోని పతంగి రామన్న ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి వేడుకలలో రంగవల్లి ఉట్టి కొట్టుడు భోగి వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముందస్తు సంక్రాంతి వేడుకలు చిన్నారులు వేసినటువంటి ముగ్గులు పూర్తి కొట్టడం భోగి వంటివి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి రమణారెడ్డి మరియు ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి బీరం రెడ్డి ఈశ్వర్ రెడ్డి, పి ఈ టి చౌడంమురళి మరియు ఉపాధ్యాయులు పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. రాబోవు సంక్రాంతి ప్రతి కుటుంబాలలో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు.

# విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడి లైట్లు ఏర్పాటు



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం కామసముద్రం గ్రామపంచాయతీలో విద్యుత్ స్తంభాలకున్న ఎల్ఈడి లైట్లు పని చేయక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో ప్రజలు గ్రామపంచాయతీ కార్యదర్శి కేశవరెడ్డికి సమస్యను విన్నవించడంతో వెంటనే స్పందించిన ఆయన స్థానిక సర్పంచ్ రాజవోలు వెంకటసుబ్బారెడ్డి సహకారంతో విద్యుత్ స్తంభాలకున్న ఎల్ఈడి లైట్లకు మరమ్మత్తులు చేపించి ఎల్ఈడి లైట్లు వెలగనిచోట కొత్తవి అమర్చడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి కేశవరెడ్డి తెలిపారు సమస్యపై వెంటనే స్పందించి పరిష్కరించిన గ్రామ సర్పంచ్ రాజవోలు వెంకటసుబ్బారెడ్డి పంచాయతీ కార్యదర్శి కేశవరెడ్డి లకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# కెసికాలువలు అభివృద్ధేలక్ష్యం

## ప్రాజెక్టు చైర్మన్ రామలింగారెడ్డి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: రైతులకు చివరి ఆయకట్టు వరకు కెసి కాలువలు ద్వారా సాగునీరు అందించేందుకు అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామని కెసి కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బి రామలింగారెడ్డి అన్నారు గురువారం జిల్లా సరిహద్దులోని రాజోలి ఆనకట్టను పరిశీలించారు మైదుకూరు డివిజన్ పరిధిలో కెసికాలువల మరమ్మత్తులు పూడిక తీయడం రోడ్లు వివిధ అభివృద్ధి పనులకు 30 కోట్లు నిధులు మంజూరు చేయిస్తామన్నారు వచ్చే ఫిబ్రవరి నెల ఆఖరి వరకు సాగునీరుఅందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాజోలి రిజర్వాయర్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రికి తెలియజేస్తామని కెసి పరిధిలో రెండు పంటలు సాగు చేసేందుకు ఈ రిజర్వాయర్ ద్వారా ప్రయోజనం కలుగుతుందన్నారు. కెసి పరిధిలో నీటిని నిల్వ చేసుకుంటే రాబోయే రోజుల్లో వర్షాలు సక్రమంగా కురవనప్పుడు సాగునీటితో రైతులు పంటలు సాగు చేసేందుకు రిజర్వాయర్ అవసరమన్నారు కెసి రైతుల ప్రయోజనం కోసం శక్తి వంచన లేకుండా పాటు పడతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు వైస్‌చైర్మన్ గురివిరెడ్డి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, డిఇ పుల్లయ్య ఏఈలు గురు మోహన్ రెడ్డి సుబ్బరాయుడు జమాల్ కెసీ కాలువ నీటి సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే ఉంచాలి: కామనురు శ్రీనివాసులురెడ్డి

కడప, మేజర్‌న్యూస్ : కడపలోని ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించుకు పోవాలని ప్రభుత్వ పెద్దలు కృతనిశ్చయంతో ఉన్నారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కామనురు శ్రీనివాసులురెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 12 తారీఖున ఆదివారం ఉదయం 10 గంటలకు కడప నగరంలోని ఐఎంఏ హాల్లో రాయలసీమ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో జరగబోయే సదస్సుకు సంపూర్ణ మద్దతు ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరుచున్నాను సంప్రదాయం, మార్గదర్శకాల్ని పక్కకుతోసి తమ పంతం నెగ్గించుకోవాలని చూస్తున్నారు. ఈ అన్యాయాన్ని మనం తిప్పికొట్టాలి. పాలకులు, పాలక పార్టీలు ఏవైనా సరే, దశాబ్దాల తరబడి రాయలసీమ బిడ్డలుగా మనం 'సవతి తల్లి' నిర్లక్ష్యానికి గురవుతున్నాం. తిరుగులేని సత్యమిది. మళ్ళీ మళ్ళీ పునరావృతం అవుతున్న విషాదమిది ! ఇప్పటికే మన కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్లో భాగమైన ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ అమరావతి కి తీసుకుపోయారు. తాజాగా, రాయలసీమ నుంచి లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్, ఏపీఈఆర్సీ, వక్స్ ట్రిబ్యునల్, సీబీఐ కోర్టు అమరావతికి తరలిస్తున్నారన్న వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాయలసీమ నడిబొడ్డున ఉన్న ఏపీజీబీ ప్రధాన కార్యాలయం తంలింపును దృఢంగా మనం ప్రతిఘటించాల్సి ఉంది. ఏపీజీబీ ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించడం అంటే రాయలసీమ ప్రజలంటే వరుస పాలకులకు లెక్కలేనితనమే కారణమన్నారు. గ్రామీణ బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్ణయించబడే ప్రధాన కార్యాలయం మన లాంటి వెనకబడిన జిల్లాలకే అవసరం ఎక్కువ. అంతేకాక, ప్రధాన కార్యాలయం ప్రత్యక్ష పరోక్ష ఉపాధి అవకాశాలకు కూడా వీలు కల్పిస్తుంది. మనలాంటి పేద, మధ్యతరగతి, చిన్న సన్నకారు రైతులకు, చిన్నచిన్న వ్యాపారులకు, డ్వాక్రా సంఘాలు, చేతివృత్తులు, చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి సంఘాలకు, ఎదిగొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇలా అనేక రకాల వారికి రుణాలను ఇచ్చే బ్యాంకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రాయలసీమకు జరిగిన అనేక అన్యాయాల కొనసాగింపుగానే అన్ని సంస్థల తరలింపు జరుగుతున్నది. ఏపీజీబీ తరలింపును అడ్డుకోక పోతే, రాయలసీమకు నష్టం చేసే మరెన్నో నిర్ణయాలు ఈ



'మంచి ప్రభుత్వం' కూడా చేస్తున్నది. రాయలసీమ పట్ల వివక్షను, జరిగే అన్యాయాలను కడదాకా ప్రతిఘటించడం నేటితరం కర్తవ్యం. లేకపోతే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవు! ఈ కార్యక్రమానికి ఉపన్యాసకులుగా? సి.ఓబుల్ రెడ్డి కన్వీనర్, రాయలసీమ అభివృద్ధి వేదిక, సాకే శైలజానాథ్ ,వై జయరాజు, రామానాయుడు ,కె.ప్రభాకర్ రెడ్డి ,హరి కిషోర్ రెడ్డి ,ఎన్ రవిశంకర్ రెడ్డి హాజరవుతారు. ఈ లక్ష్య సాధన కోసం జరుగుతున్న 'సీమ సదస్సు'కు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆహ్వానిస్తున్నామన్నారు.

# పరిశ్రమలతోనే జిల్లా ఆర్థిక ప్రగతి

## జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

చింతకొమ్మదిన్నె : మేజర్ న్యూస్,పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కొప్పర్తి పారిశ్రామిక వాడలోని డిక్సన్ ఇండస్ట్రీ మీటింగ్ హాలులో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువ మందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లు కూడా సహకరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమల ప్రమోషన్‌కు సంబంధించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడలో మౌలిక వసతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారిశ్రామికవేత్తలకు సహాయ సహకారాలు అందించాలన్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడలోని వివిధ పరిశ్రమల్లో పనిచేసే మహిళా ఉద్యోగుల భద్రత, రవాణా సదుపాయం కోసం సమావేశంలో సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరారు. అందుకు స్పందించిన కలెక్టర్ ఆర్టీసీ యాజమాన్యంతో మాట్లాడి రోజుకు ఎన్ని సర్వీసులు, ఎక్కడెక్కడ స్థాపింగ్స్ అవసరమో ఆ మేరకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. పారిశ్రామిక వాడలో భద్రత కోసం.. భద్రతా ఏజెన్సీతో మాట్లాడుకుని.ఆయా పరిశ్రమల సమన్వయ సహకారంతో 24 గంటల భద్రతా సౌకర్యాన్ని సమకూర్చుకోవాలని సూచించారు. ఇండస్ట్రీల ప్రమోషన్ లో భాగంగా ఎదురయ్యే సమస్యలు, పెండింగ్ అప్రూవల్‌కు గల కారణాలు తెలుసుకుని కారకులపై శాఖాపరమైన చర్యలు తీయకుంటామని హెచ్చరిం చారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2023-27 ద్వారా ఎస్సి, ఎస్టీ, బీసీ కేటగిరీకి సంబంధించి రెండు పరిశ్రమల యూనిట్లకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద మంజూరైన రాయితీ వివరాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ 2023 -27 ప్రకారం బడుగు వికాసం ఎస్సీ, ఎస్టీ క్యాటగిరీకి సంబంధించి ఇప్పటికే ఆమోదం తెలిపిన ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీ చేపట్టిన వివరాలను డిటివో తెలియజేసారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో



కలెక్టర్ కు వివరించగా. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అంతకుముందుకొప్పర్తి పారిశ్రామిక వాడలోని అన్ని క్లస్టర్లలో నిర్వహణలో, ఏర్పాటు కానున్న వివిధ పరిశ్రమల యూనిట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే నూతనంగా అధునాతన వసతులతో నిర్మించిన ఇండస్ట్రియల్ గెస్ట్ హౌస్ ను, అక్కడి వసతులను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సమావేశంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, డిఆర్ డిఎ పిడి ఆనంద్ నాయక్, ఐపివో ఎల్డిఎం జనార్ధనం, డిటిసి డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ శ్రీకాంత్ నాయక్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ కృష్ణ మూర్తి, ఏపీఐఐసీ ప్రతినిధులు, డిక్కీ, సిక్కి, డీఐఏ జిల్లా కోఆర్డినేటర్లు శివశంకర్, జ్ఞాన ప్రకాష్, బాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అగ్నిమాపక డిడిఆర్ఎఫ్ అధికారులు, డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్పిడీసీఎల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# విజయభారతి పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

**- అపూర్వ స్వాగతం పలికిన డాక్టర్ ఎన్.సేతు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని సొసైటీ కాలనీలో నందు గల విజయభారతి పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థినీ,విద్యార్థులు పోటాపోటీగా పాఠశాల ముందు రంగురంగుల ముగ్గులు వేసి వివిధ ఆకారాలలో రంగవల్లులను తీర్చిదిద్ది అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయభారతి పాఠశాల గత మూడు దశాబ్దాలుగా పట్టణంలోనే మొదటి స్థానంలో నిలుస్తూ ఎంతోమంది ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దిందని గుర్తు చేశారు. డాక్టర్ ఎన్.సేతు పాఠశాలను ఎంతో క్రమశిక్షణతో నిర్వహించడంతో ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థానాలలో స్థిరపడి విదేశాలలో కూడా మంచి ఉద్యోగాలు సాధించి మదనపల్లి కీర్తి ప్రతిష్టలు పెంచారని కితాబిబునిచ్చారు. పాఠశాలలో మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు విలువనిస్తూనే విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలుకతీస్తూ క్రమశిక్షణతో వారిని భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడంలో తమదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఇందుకు కళాశాల కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ అవలంబిస్తున్న విధివిధానాలే కారణమన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉట్టిని కొడుతూ అందరిని ఉత్తేజపరిచారు. తమ ఆహ్వానం మేరకు ముందస్తు సంక్రాంతి సంబరాలకు హాజరైన ఎమ్మెల్యేకి కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జెసిబి మధు,జెసిబి వేణు,మంచు గురుమూర్తి,బాలమాలి శేఖర్, బాబా, మంజునాథ్,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరు పాతబస్టాండ్( ఎన్టీఆర్ సర్కిల్) వద్ద డివైడర్లు ఏర్పాటు చేయ్యాలి

**-భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్**



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ మాట్లాడుతూ కోడూరు పాత బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న డివైడర్ (స్టాప్ గేట్స్) కూటమి ప్రభుత్వం రాగానే వాటిని తొలగించడం జరిగింది. దానివల్ల ఎన్నో ఇబ్బందులు ప్రమాదాలు జరుగుతున్నాయి బైక్ వాళ్లు ,ఆటో వాళ్ళు వారికి ఇష్టం వచ్చినట్లు హఠాత్తుగా ఆటు వైపు నుండి ఇటువైపుకు, ఇటువైపు నుండి అటువైపుకు వస్తున్న వాహనాలను పట్టించుకోకుండా వారికి ఇష్టం వచ్చినట్టు చూడకుండానే దాటుకుంటున్నారు దానివల్ల బస్సులు లారీలు కార్లు ఆగిపోవడం ప్రయాణానికి అంతరాయం జరగడం.

ప్రమాదాలు యాక్సిడెంట్స్ జరగడం జరుగుతున్నాయి. పాదచారులకు కూడా ఎంతగానో ఇబ్బందికరంగా ఉంది. కాబట్టి వెంటనే ఎన్టీఆర్ సర్కిల్లో డివైడర్స్ ను ఏర్పాటు చేయాలని, ఆ సర్కిల్లో పోలీస్ కానిస్టేబుల్ గారిని అక్కడ ఉండే విధంగా చూడాలని రైల్వే కోడూరు మండల సీఐ హేమ్ సుందర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. కాబట్టి వెంటనే ఆర్ అండ్ బి వాళ్లు కూడా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విజ్ఞప్తి చేయుచున్నది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మొగిలి వినయ్, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి శెట్టిపల్లి నరసయ్య పాల్గొన్నారు.

# తిరుపతి ఘటనలో భక్తుల మృతి అత్యంత బాధాకరం

**- మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం అందజేయాలి**

**- సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద వాల్మీకి సంఘం ధర్నా**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తిరుపతి ఘటనపై సమగ్ర విచారణ జరపి,మృతుల కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,టీటీడీ ఈవోను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద వాల్మీకి సంఘం ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనార్థం,వైకుంఠ ద్వార దర్శన ఉచిత టోకెన్లు ఇచ్చే విష్ణు నివాసం నందు భక్తులు క్యూలైనులో తోపులాట జరిగి 6 మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. దీనికి కారకులైన వారిపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి,దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహిస్తూ టీటీడీ ఈవోను సస్పెండ్ చేసి,భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. టీటీడీ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి వల్లే ఇంత పెద్ద ఎత్తున ప్రమాదం సంభవించి ఆరు కుటుంబాల్లో తీరని విషాదం నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జయసింహ, భగీరదేవా, జగదీష్, నరసింహులు, లక్ష్మీనారాయణ, కోనే రమణప్ప,వెంకటరమణ, జయరాం, కృష్ణ,నిర్మలమ్మ, మునిస్వామి,కృష్ణప్ప, రామకృష్ణ పాల్గొన్నారు.



# జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు మదనపల్లె యువకుడు ఎంపిక



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు మదనపల్లెకు చెందిన యూసఫ్ ఎంపికయ్యాడు. జనవరి 17 నుండి 19 వరకు ఒరిస్సా రాష్ట్రంలోని పూరిలో జరిగే జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో ప్రాతినిత్యం వహిస్తాడు. విజయభారతి విధ్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు యూసఫ్‌ను ఆర్థికంగా ఆదుకుంటూ గురువారం విజయభారతి పాఠశాలలో క్రీడాకారుడు యూసఫ్‌కు రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. జాతీయస్థాయిలో రాణించి భారత జట్టుకు ఆడాలని శుభాశీస్సులు అందజేశారు.



# వెలుగులో అంబరాన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు

**- వృద్ధులు,చిన్నారులతో సందడి చేసిన ఉదయ్ మోహన్ రెడ్డి**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అమ్మచెరువు మిట్ట వెలుగు స్వచ్ఛంద సేవ సంస్థ నందు గురువారం అట్టహాసంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వెలుగు సిబ్బంది,చిన్నారులు మరియు వృద్ధులు కలసి ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. వెలుగు ప్రాంగణమంత రంగురంగుల ముగ్గులతో,వివిధ రకాల పూల అలంకరణతో ముస్తాబు చేసి,అందరూ కొత్త బట్టలు ధరించి పండుగ వేడుకల్లో ఆనందోత్సాహలతో పాల్గొన్నారు. అలాగే అందరూ కలసి మ్యూజికల్ చైర్స్,కబడ్డీ,కోకో వివిధ ఆటల పోటీలలో పాల్గొన్నారు. అనంతరం ఎంతో భక్తి శ్రద్ధలతో గోమాతను పూజించి,భోగిమంట వేసి ప్రసాదాలను స్వీకరించారు. పల్లెటూర్లను తలపించే వాతావరణంలో ఈ సంవత్సరం ఎంతో ఆనందంగా ముందస్తు సంక్రాంతిని జరుపు కున్నామని అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఆప్యాయత అనురాగాల నడుమన సంక్రాంతిని వెలుగు సంస్థలో ఎంతో అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ సంబరాల్లో సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ఈసి మెంబర్ సుజాత,ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ,సిబ్బంది,చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.

# మన్నూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని మన్నూరు ఐరావత నగరు (పెద్ద రైస్ మిల్లు రోడ్డు) లో వెలసిన శ్రీ గోదా మహాలక్ష్మీ సమేత ఐరావత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ నిర్వహకులు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు చేశారు. దేవాలయం ఏర్పాటు చేసి ఏడాది పూర్తవుతున్న సందర్భంలో ఆలయ కమిటీ నిర్వహకులు వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భక్తులకు ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటలకు భగవద్గీత పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం ఉంటుందన్నారు. మధ్యాహ్నం వెంకటేశ్వర స్వామికి హారతులు, భక్తులకు తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం 5 గంటలకు ఇస్కాన్ బృందం వారిచే భక్తి గీతాలతో పాటు, కోలాట కార్యక్రమాలు కూడా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. భక్తాదులు విశేషంగా విచ్చేసి స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం గుండా దర్శించుకుని తరించాలని వారు కోరారు.

# మాధురి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు



**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం మాధురి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే ముగ్గుల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాధురి స్కూల్ చైర్మన్ డాక్టర్ రేపన సుధాకర్ మాట్లాడుతూ ఈ పండగ అంతా ఐక్యత మరియు స్నేహానికి సంబంధించినది గాలిపటాలు ఎగరవేయడం ఉల్లాసమైన ఆనందకరమైన ప్రకంపనాలు తెలియజేస్తుంది. సంక్రాంతి అనేది చీకటిపై కాంతి విజయాన్ని చెడుపై మంచి మరియు నిరాశపై ఆశను సూచిస్తుంది. భోగి పళ్ళు దిష్టి నిర్వహించడం ద్వారా పిల్లలకు హానికరమైన లేదా అవాంఛనీయమైన విషయాలు వారి జీవితం నుండి తొలగించబడతాయని భావిస్తారు అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో 'చిట్వేలి'ప్రతిభ



**చిట్వేలి మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఈ నెల 7,8 తేదీల్లో విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో చిట్వేలి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు విజేతగా నిలిచారు.'టీచర్స్ విభాగం' నుంచి జీవశాస్త్ర ఉపాధ్యాయుడుఅంతటి శివనారాయణ గౌడ్ జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికయ్యారు.వారు రూపొందించిన ' ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి కాపర్ కోటెడ్ బాటిల్ ' అనే ప్రాజెక్టు ఎంపిక య్యారు.ఈ సందర్భంగా గురువారం నాడు ప్రధానోపాధ్యాయులు ఎ.బి.యన్.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రయ్య, స్వామీజీ,దుర్గరాజు,వెంకటసుబ్బయ్య, గాయత్రి, లక్ష్మీకళావతి, సుహాసిని,బాదూషా, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

– ఒకరు మృతి , ఇద్దరి గాయాలు

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం లోని కన్యకాచెరువు సమీపంలో గురువారం సాయంకాలం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనగా అందులో ఒకరు మృతి చెందారని మరో వాహనంపై ఉన్న వారికి గాయాలయ్యాయని సమాచారం రావడంతో ఏఎస్ఐ సుబ్బరాయుడు కానిస్టేబులు మహేంద్ర రాఘవేంద్ర వర్మ మేరీ లతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగిందని నందలూరు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తిని పంచనామా నిమిత్తం రాజంపేట ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ కు తరలించడం జరిగిందన్నారు, గాయపడిన వారిని కూడా రాజంపేటకు తరలించామని ఎస్ఐ తెలిపారు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

## అంగన్వాడీ సెంటర్లకు పాత్రల పంపిణీ చేసిన సిడిపిఓ

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం అంగన్వాడీ సెంటర్లు మరో అమ్మబడి అని చెప్పవచ్చు తల్లిదండ్రులు బాల్య వయసు లో తమ సమక్షంలో ఉండే పిల్లలు అంగన్వాడి సెంటర్ లో ఉంచుతున్నారంటే అంగన్వాడి సెంటర్ల పైన ప్రజలకు ఏ పాటీ నమ్మకం ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అంగన్వాడీ టీచర్ల ఆయాల బాధ్యత విధులు అనన్య సామాన్యము ఎంతోమంది చిన్న పిల్లలకు వారు ఆలనా పాలనా చూస్తుంటారు ప్రభుత్వం కూడా కుల మతాలకు అతీతంగా అందరి పిల్లలకు సరైన పౌష్టికాహారం అందాలని అనేక రకాల ప్రోటీన్లతో కూడిన ఆహారాన్ని అందిస్తూ ఉంది అందుకే అంగన్వాడీ సెంటర్లను మరో అమ్మ ఒడిగా వర్ణిస్తారు నేడు ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లకు వంట పాత్రల ...ఐసిడిఎస్ చిట్వేల్ ప్రాజెక్టులోని 144 వాడి కేంద్రాలకు వంట పాత్రలను గురువారం ఐసి డీఎస్ చిట్వేల్ ప్రాజెక్టు కార్యాలయంలో పంపిణీ చేశారు.ప్రస్తుతంరకరకాలవైరస్లుపిల్లలఆరోగ్యంపైప్రభావాన్ని చూపుతున్నాయనివాటిపట్లఅప్రమత్తంగా ఉండాలని సిడిపిఓ సూచించారు. సెంటర్ పరిసరాలుపరిశుభ్రంగాఉంచుకోవాలన్నారు.ఆహారపదార్థాలు వండేటప్పుడుజాగ్రత్తలు పాటించాలన్నారు.సిడిపిఓ నిర్మల జ్యోతి తోపాటు వసుంధరమ్మసురేఖ రాణి రాజేశ్వరి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు



# కన్నుల పండుగలా నాగూర్ వలి పుట్టినరోజు వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే,కూటమి నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే ప్రధాన అనుచరుల్లో ఒకడుగా ప్రసిద్ధిగాంచిన పసుపు సైనికుడు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి అట్టహాసంగా జరిగాయి.ఇందులో భాగంగా ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పలువురు కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాగూర్ వలి ఎంతో కృషి చేశారన్నారు.ఎన్నికల సమయంలో అహర్నిశలు శ్రమించి పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు.ముఖ్యంగా యువతను నాగూర్ వలి ముందుండి నడిపించారన్నారు.అదేవిధంగా కార్యకర్తలకు,నాయకులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తార న్నారు.నిరంతరం పార్టీ అభ్యున్నతి కోసం పనిచేసే నాగూర్ వలి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం నాగూర్ వలి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ఎమ్మెల్యే నిరంతరం పనిచేస్తున్నార న్నారు. అటువంటి నాయకుడు నియోజకవర్గ ప్రజలకు లభించడం అదృష్టమన్నారు.ఆయననాయకత్వంలో పనిచేయడం చాలాసంతోషంగాఉందన్నారు.తనపై అభిమానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియ జేసుకుం టున్నానని, మున్ముందు అందరి ప్రేమాను రాగాలు ఇలాగే తనపై కొనసాగాలని ఆకాంక్షించారు.టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,సీనియర్ నాయ కులు పచ్చిపాల తులసి రామకృష్ణ, ఆర్.జె. వెంకటేష్, కమలామ్రి కృష్ణ,యర్రబల్లి వెంకట రమణా రెడ్డి,నవీన్ చౌదరి,సూదీళ్ల సుధాకర్, జనసేన నాయకురాలు దారం అనిత,హరిప్రసాద్, బాలుస్వామి, షంషీర్,సర్పంచ్ప్రభాకర్,గిరీష్ కుమా ర్, సహదేవ నాయుడు, ప్రసాద్,ఆషిక్, బాలమాలి శేఖర్,మంగళ ప్రభాకర్,వేమయ్య, శివకృష్ణ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఫల్ హెర్బల్ సంస్థను కోడూరు ఉద్యాన విద్యార్థులు, నిమ్మ ఉత్పత్తులపై పరిశీలన




**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో బీఎస్సీ ఉద్యాన కోర్స్ నాలుగవ సంవత్సరం విద్యార్థులు గురువారం తిరుపతి జిల్లా గూడూరు సమీపంలోని. సీఫల్ హార్బర్ సంస్థను సందర్శించారు. గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా పెట్లూరు నిమ్మ పరిశోధన స్థానంలో శిక్షణ పొందుతున్న 12 మంది విద్యార్థులు స్థానిక పారిశ్రామిక సందర్శించారు. పెట్లూరు నిమ్మ పరిశోధన సంస్థ అధిపతి డాక్టర్ పి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఫర్ అర్బన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో నిమ్మ ఉత్పత్తుల తయారీని పరిశీలించారు. ఆ సంస్థలో మొత్తం అనేక విషయాలను తెలుసుకున్నట్లు వారు తెలిపారు. నిమ్మ శుద్ధి, నిమ్మ తైలం పీచుతో పౌడర్ తయారీ విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీని గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా రానున్న రోజుల్లో రైల్వే కోడూరు ప్రాంతంలో కూడా ఇటువంటి ప్రయోగాలను కూడా చేసేందుకు విద్యార్థులు కూడా శక్తివంతం లేకుండా కృషి చేసేందుకు పరిశోధన జరుగుతుంది. అదేవిధంగా విద్యార్థులకు చక్కటి పరిశోధన గురించి రైల్వేకోడూరులోని ఉద్యాన కళాశాల బోధన సిబ్బంది ఇటువంటి ప్రయోగాల పట్ల విద్యార్థులకు అవగాహనను కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త కాంతర్ నాయక్, ఏ డి ఆర్ డాక్టర్ బి హరి మల్లికార్జున రెడ్డి, తో పాటు సంస్థ ఎండీ ఎలవర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే

– ద్వారకనాథ్ రెడ్డిని సన్మానించిన వైసీపి నాయకులు రెడ్డిహరి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సమావేశం చైర్మన్ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి,ఎంపీ మేడపాటి రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే అన్నమయ్య జిల్లా వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్,జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు,కడప జడ్పీ చైర్మన్ శారద ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిని శాలువాతో,సత్కరించి పూలమాల వేసి బి.కొత్తకోట మండలం జేఏసీ మండల కన్వీనర్ రెడ్డిహరి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా రెడ్డిహరి మాట్లాడుతూ అభివృద్ధి సమన్వయకమిటీ సమావేశం అద్భుతంగా జరిగిందన్నారు. గతంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించడం జరిగిందన్నారు. తంబళ్లపల్లి నియో జకవర్గం అభివృద్ధిపై ఈ సమావేశంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ప్రస్తావించారు.